ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 138 | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## అవిశ్వాసానికి వేళాయె

### మార్చి 9న చర్చ, ఓటింగ్

- కాంగ్రెస్ నేతృత్వంలో వందకు పైగా ఎంపీల సంతకాలు
- బడ్జెట్ సమావేశాల రెండో దశలోనే కీలక పరిణామం..
- రాజకీయంగా ఉత్కంఠభరితంగా మారిన స్పీకర్‌పై అవిశ్వాసం..

**న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ప్రధాన విపక్షం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇతర విపక్ష పార్టీలు కలిసి 100కు పైగా ఎంపీల సంతకాలతో అవిశ్వాస తీర్మానం నోటీసు సమర్పించాయి. దీనిపై అంతర్గతంగా చర్చించిన కేంద్ర ప్రభుత్వ వర్గాలు మార్చి 9న ఈ తీర్మానంపై లోక్ సభలో చర్చ జరిపి అదే రోజు ఓటింగ్ నిర్వహించాలని నిర్ణయించాయి.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ మార్చి 8న ప్రారంభం కానుండగా, (మిగతా 2లో)



## భారత్ ఘన విజయం

- టి 20 వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్ పై భారత్ భీకర విజయం..
- 61రన్నుల తేడాతో దుమ్ము రేపిన భారత్..
- ఇషాన్‌కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో భారీ స్కోరు..
- బుమ్రా, అక్షర్ బౌలింగ్‌కు తలొగ్గిన పాక్ బ్యాట్స్‌మెన్‌లు..



**కొలంబో (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
టి20 వరల్డ్ కప్‌లో అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూసిన భారత్–పాకిస్తాన్ సమరం అభిమానులకు ఉత్కంఠభరిత క్షణాలను అందించింది. ఎప్పటిలాగే ఈ రెండు జట్ల మధ్య జరిగిన పోరు క్రీడాస్ఫూర్తి, పోటీ తత్వం, భావోద్వేగాల సమ్మేళనంగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభం నుంచే స్టేడియం ప్రేక్షకులతో నిండిపోగా, ప్రతి బంతికి హర్షధ్వానాలు మారుమోగాయి. ఈ ప్రతిష్ఠాత్మక పోరులో భారత్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటుతూ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు జాగ్రత్తగా ఇన్నింగ్స్ ఆరంభించింది. (మిగతా 2లో)




## కృత్రిమ మేధ మహోత్సవం

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పో 2026..
- 13 దేశాల ప్రత్యేక ప్రదర్శన విభాగాలు..
- 600కు పైగా సృజనాత్మక సంస్థల ఆవిష్కరణలు..
- 70 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ ప్రదర్శనలు..
- ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలతో కీలక భేటీలు..
- భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి భారీ పెట్టుబడుల ఆశలు..
- 22 భారతీయ భాషల్లో స్వదేశీ మేధా నమూనాలు
- రెండున్నర లక్షల మందికి పైగా ముందస్తు నమోదు..

**న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
న్యూఢిల్లీ వేదికగా భారత్ కృత్రిమ మేధ రంగంలో మరో చారిత్రాత్మక అడుగు వేయనుంది. ఫిబ్రవరి 16 సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పో 2026ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభ దేశంలో కృత్రిమ మేధ వినియోగాన్ని సామాన్య ప్రజల జీవితానికి మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగనుంది. ఈ మహాసభలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీ సహా మొత్తం 13 దేశాలు ప్రత్యేక ప్రదర్శన విభాగాలను ఏర్పాటు చేయనున్నాయి. ఆయా దేశాలు తమ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన ఫలితాలను ప్రదర్శించనున్నాయి. దీనివల్ల భారత్‌తో అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 600కు పైగా ప్రతిభావంతమైన సృజనాత్మక సంస్థలు తమ సరికొత్త ఆవిష్కరణలను ప్రదర్శించనున్నాయి. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, (మిగతా 2లో)

## శ్రీశైల క్షేత్రంలో అంబరాన్నంటిన ప్రభోత్సవం

భారీ సంఖ్యలో హాజరైన భక్తాదులు ప్రభోత్సవ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు..

వివరాలు లోపలి పేజీలో



## నిరంకుశ పాలన

- ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రభుత్వం విఫలం..
- హామీలు గాలిలో కలిపేసిన కూటమి..
- డైవర్షన్ రాజకీయాలతో తప్పిదాల ముసుగు..
- కూటమిపై వరుదు కళ్యాణి తీవ్ర విమర్శలు..



**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
విజయవాడలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల (మిగతా 2లో)

## ప్రజలందరిపై పరమశివుడి ఆశీస్సులుండాలి.. పవన్‌కళ్యాణ్

- శ్రీశైలం, శ్రీకాళహస్తి, పంచారామాల విశిష్టతకు గుర్తు..
- 41 శైవ క్షేత్రాల్లో అధికారిక వేడుకలు..
- కోటప్పకొండకు కొత్త రోడ్డు అనుమతులు..
- ఆలయాల పవిత్రతే ప్రభుత్వ ధ్యేయం..
- భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి..
- రాష్ట్ర సుభిక్షత కోసం పరమశివుని ఆశీస్సులు కోరిన డిప్యూటీ సీఎం..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ పుణ్యభూమి అని కొనియాడిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాల వైభవాన్ని గుర్తు చేశారు. (మిగతా 2లో)

## వలీభాయ్... నీపై వివక్ష బాధాకరం

- మేడారం జాతరలో 'కోవా బన్' కలకలం...
- చిరు వ్యాపారి వలీకి రాష్ట్రవ్యాప్త అండ....
- వివక్షపై స్పందించిన మంత్రి నారా లోకేష్..
- వలీని ప్రత్యక్షంగా కలుస్తానని హామీ..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతరలో చోటుచేసుకున్న 'కోవా బన్' వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. భక్తుల రద్దీతో కళకళలాడే ఈ మహాజాతరలో అనేకమంది చిరు వ్యాపారులు తమ జీవనోపాధిని కొనసాగిస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు వలీ. కేవలం రూ. 10కే కోవా బన్ విక్రయిస్తూ భక్తులకు సేవలందిస్తున్న సమయంలో ఒక (మిగతా 2లో)

## నేతన్నలకు ఉచిత విద్యుత్ ఓ వరం

### ఏప్రిల్ 1 నుంచి అమలు

- ఎన్నికల హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధం..
- అర్హుల జాబితా సిద్ధం చేసిన అధికారులు..
- తాజా బడ్జెట్‌లో ప్రత్యేక నిధుల కేటాయింపు..
- వేలాది కుటుంబాలకు ప్రత్యక్ష లాభం..
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చే నిర్ణయం..
- సిఎంకు మంత్రి సవిత కృతజ్ఞతలు



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు శుభవార్త తెలిపింది. రాష్ట్రంలోని చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు రంగం సిద్ధం చేసింది. గత ఎన్నికల ప్రచారంలో చేనేత కార్మికులను ఉద్దేశించి ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన నేత (మిగతా 2లో)

## మొదలైన ఎండ వేడి

- రాయలసీమలో 40 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు..
- నంద్యాల అగ్రస్థానంలో ఉష్ణోగ్రత నమోదు..
- గాలుల దిశ మార్పుతో పెరిగిన వేడి ప్రభావం..
- ఉత్తరాంధ్రలో చలి తగ్గుముఖం..
- రాత్రివేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్న పరిస్థితి..
- రాబోయే రోజుల్లో మరింత తీవ్రతకు అవకాశం..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
రాష్ట్రంలో సూర్యుడు ఇప్పటికే తన విశ్వరూపాన్ని ప్రదర్శించడం ప్రారంభించాడు. సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్‌లో కనిపించాల్సిన ఉష్ణోగ్రతలు ఈసారి ఫిబ్రవరిలోనే ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గత వారం రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతూ వస్తుండగా, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం వేడి మంటల్లో చిక్కుకుంది. నంద్యాల, కడప, అనంతపురం జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల మధ్య నమోదవ్వడం విశేషం. ఇది (మిగతా 2లో)

## తిరుపతిలో శివరాత్రి శోభ

- శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు..
- ఒకేరోజు రెండు రథోత్సవాల దర్శనం..
- భక్తుల రద్దీకి ప్రత్యేక క్యూ లైన్లు, చలువ పందిళ్లు..
- రథోత్సవం ద్వారా ఆత్మానాత్మ వివేక బోధన..
- రథయాత్రలో గోవిందన నామ స్మరణతో భక్తుల ఉత్సాహం..
- చివరిరోజు చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి



**తిరుపతి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం ఘనంగా ప్రారంభమైంది. తెల్లవారు జామునే ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగి పోయింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసింది. ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమయ్యాక పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామివారిని, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల (మిగతా 2లో)

# నిరంకుశ పాలన

(మొదటి పేజి (తరువాయి)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటీ నెరవేర్చలేకపోయిందని మండిపడ్డారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించకుండా ప్రభుత్వం రాజకీయ దాడులకే పరిమితమైందని విమర్శించారు.ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను మళ్లించేందుకు కూటమి నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా తిరుపతి లడ్డూ ప్రసాదం అంశాన్ని అనవసరంగా తెరపైకి తెచ్చి ప్రజల్లో అయోమయం సృష్టించారని ఆరోపించారు. లడ్డూలో ఎలాంటి జంతు కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా చెప్పినప్పటికీ, ఆ అంశాన్ని రాజకీయ లాభాల కోసం వినియోగించుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో రెడ్ బుక్ పాలన అమలవుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రత్యర్థులపై దాడులు చేయడం తగదని అన్నారు. టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని కోరినందుకు అంబటి రాంబాబుపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చట్టవ్యవస్థ పరిస్థితిని స్పష్టం చేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు తమ అనుచరులకు కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు. పారదర్శకత లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హానికరమని అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు.ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకు పెరుగుతోందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి సిద్ధంగా ఉన్నారని వరుదు కళ్యాణి ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# వలీభాయ్..నీపై వివక్ష బాధాకరం

(మొదటి పేజి (తరువాయి)

ఒక యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు అతనితో చేసిన ఇంటర్వ్యూ వివాదానికి దారితీసింది."ఇంత తక్కువ ధరకు ఎలా ఇస్తావు? ఇందులో హానికరమైన పదార్థాలు కలిపావా?" అంటూ ప్రశ్నించడమే కాకుండా, అతని మతాన్ని ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరంగా మారింది. వ్యూస్, లైక్స్ కోసం చేసిన ఈ చర్య ఒక శ్రమజీవి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని నెటిజన్లు మండిపడ్డారు. నిజాయితీగా వ్యాపారం చేసుకునే వ్యక్తిని ప్రోత్సహించకపోయినా పరవాలేదు కానీ, కులమతాల రంగు పులిమి సమాజంలో విద్వేషాన్ని రగిల్చడం సరికాదని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ ఘటన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చేరడంతో ఆయన స్పందన చర్చనీయాంశమైంది. వలీకి అండగా నిలుస్తూ చేసిన ట్వీట్ వైరల్ అయింది. "ప్రియమైన సోదరుడు వలీ.. నువ్వు ఎదుర్కొన్న వివక్షకు నేను బాధపడుతున్నాను. సామరస్యానికి మారుపేరైన మన తెలుగు సమాజంలో ఇటువంటి మతపరమైన చిచ్చులకు తావులేదు. త్వరలోనే నిన్ను కలిసి నీ ఫేమస్ కోవా బన్ రుచి చూస్తాను. మేమంతా నీకు తోడుగా ఉన్నాం" అని పేర్కొన్నారు. మంత్రి స్పందనతో పాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు, పలువురు సామాజిక కార్యకర్తలు వలీకి మద్దతుగా నిలిచారు. ఒక చిన్న వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఈ ఘటన సోషల్ మీడియా వినియోగంపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. వ్యూస్ కోసం ఏదైనా చేయాలనే ధోరణి సమాజంలో విభేదాలను పెంచే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ వేదికలపై బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరమని సూచిస్తున్నారు. ఒక సామాన్య వ్యాపారి వెనుక ప్రభుత్వం, సమాజం అండగా నిలవడం సామరస్యానికి సంకేతమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఏప్రిల్ 1 నుంచి అమలు

(మొదటి పేజి (తరువాయి)

కుటుంబాల ఎంపిక ప్రక్రియను సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. గ్రామ, మండల స్థాయిలో ధృవీకరణ అనంతరం అర్హుల జాబితాకు తుదిరూపు ఇచ్చారు. తాజా బడ్జెట్‌లో నేతన్నల ఉచిత విద్యుత్ పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో ఏప్రిల్ 1 నుంచి పథకం అమల్లోకి రానుంది.ఈ నిర్ణయం ద్వారా వేలాది చేనేత, మరమగ్గాల కార్మిక కుటుంబాలకు నేరుగా లాభం చేకూరనుంది. చేనేత రంగం గత కొన్ని సంవత్సరాలుగా ముడి సరుకు ధరలు పెరగడం, మార్కెట్‌లో పోటీ తీవ్రతరమవడం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల నేతన్నల ఆదాయం తగ్గుముఖం పట్టింది. ముఖ్యంగా విద్యుత్ ఖర్చులు ఉత్పత్తి వ్యయాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగడానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.పవర్‌లూమ్ యజమానులకు 500 యూనిట్ల వరకు సాయం అందించడం ద్వారా చిన్న, మధ్య తరహా యూనిట్లకు గణనీయమైన ఊరట లభించనుంది. పవర్‌లూమ్ పరిశ్రమలను కొనసాగించేందుకు ఆసక్తి చూపుతున్న యజమానులకు ఈ నిర్ణయం ప్రోత్సాహాన్నివ్వనుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చేనేత రంగానికి కొత్త ఊపు వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌లో చేసిన ప్రకటన వీరికి ఆశాజనకంగా మారింది. నేతన్నల కుటుంబాల తరపున చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల హామీని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం నేతన్నల పట్ల తన నిబద్ధతను చాటుకుందని ఆమె స్పష్టం చేశారు. ఈ పథకం అమలు ద్వారా చేనేత రంగం బలోపేతం అవుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత దన్ను లభించనుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

# శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ

## జాగారం, ప్రత్యేక పూజలు, నందివాహన సేవలతో మారుమ్రోగిన ఆలయాలు

ప్రత్యేక ప్రతినిధి (తెలుగోడు), ఫిబ్రవరి 15

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని శైవ క్షేత్రాలు భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర నదులు, కోనేర్లలో స్నానాలు ఆచరించి, ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకుంటున్నారు. రాత్రంతా జాగారం చేసి లింగాభిషేకాలు, రుద్రపారాయణాలు, భజనలు నిర్వహించడం విశేషంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన శివాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. పోలీసులు, వాలంటీర్లు, దేవస్థాన సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

### శ్రీశైలం: ప్రభోత్సవం,నందివాహన సేవ కనులవిందు..

నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గంగాధర మండపం వద్ద అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. పుష్పాలతో అలంకరించిన ప్రభపై ఆదిదంపతులు ఊరేగుతుండగా భక్తులు శివనామ స్మరణతో కేరింతలు కొట్టారు. ప్రధాన వీధులన్నీ భక్తులతో నిండిపోగా, ప్రతి మూలలో భజన మండళ్లు శివతాండవ స్తోత్రాలు ఆలపించాయి.అక్కమహాదేవి అలంకార మండపంలో భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారికి నందివాహన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందివాహనంపై కొలువుదీరిన స్వామివార్లను దర్శించుకోవడానికి గంటల తరబడి క్యూలైన్లు కనిపించాయి. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రాత్రంతా జాగారం చేసి రుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు.

### కైకలూరు, కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పోటెత్తు..

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో వెలసిన శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం అంతా దీపాల కాంతులతో ప్రకాశిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచే కాకుండా సమీప జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు.డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల జాగారం కోసం హరినామ సంకీర్తనలు, నాట్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కోనేరు వద్ద పితృతర్పణాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించారు.



### అనంతపురం: 18 వేల బానలింగాలకు మహాభిషేకం..

అనంతపురంలో నిర్వహిస్తున్న శివ మహోత్సవం ఈసారి విశేష ఆకర్షణగా నిలిచింది. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేక మండపాలు నిర్మించారు. నర్మదా నది నుంచి సేకరించిన 18,000 బానలింగాలను ప్రతిష్ఠించి ప్రతి భక్తుడు స్వయంగా అభిషేకం చేసుకునేలా అవకాశాన్ని కల్పించారు. దీంతో భక్తుల్లో అపారమైన భక్తి ఉత్సాహం కనిపిస్తోంది.ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో అభిషేక కిట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అరుణాచలం నుంచి తీసుకొచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణోత్సవం, రుద్రహోమం, మహామంగళహారతి వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

### శ్రీ సత్యసాయి జిల్లా: తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో అంగరంగ వైభవం

ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. మర్రిమాను నీడలో వేలాది మంది భక్తులు ఉపవాస దీక్షలతో జాగారం చేస్తున్నారు. ఇక్కడి శివాలయంలో ప్రత్యేక అలంకరణలు చేసి, రాత్రంతా భజనలు, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యవేక్షణలో తాగునీరు, పార్కింగ్, భద్రత, వైద్య సదుపాయాలు కల్పించారు. అన్ని క్షేత్రాల్లోనూ పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తూ, తొక్కిసలాటలు జరగకుండా చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా శివరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికోత్సాహంతో కొనసాగుతున్నాయి.

# కృత్రిమ మేధ మహోత్సవం




(మొదటి పేజి (తరువాయి)

పర్యావరణ పరిరక్షణ, ప్రజా సేవల వంటి రంగాల్లో కృత్రిమ మేధ వినియోగాన్ని ఈ ప్రదర్శనలో ప్రత్యక్షంగా చూపించనున్నారు. దాదాపు 70 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 300కు పైగా ప్రదర్శనలు, ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహాసభ ప్రజలు, గ్రహం, పురోగతి అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకుంది. ప్రజల జీవనోపాధి మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సమన్వయంతో కృత్రిమ మేధ వినియోగం ఎలా ఉండాలనే అంశంపై చర్చలు సాగనున్నాయి. ఈ సమ్మేళనం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ సాంకేతిక రంగ ప్రముఖులతో భేటీ కానున్నారు. అందులో శ్యామ్ ఆల్ట్‌మాన్, బిల్ గేట్స్, డేరియో అమొదెయ్ తదితరులు ఉన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి పెట్టుబడులు, రాబోయే ఐదేళ్లలో ఈ రంగం సాధించనున్న వృద్ధి అవకాశాలపై చర్చలు జరగనున్నాయి.పారిస్, సియోల్ తర్వాత ఈ స్థాయి సాంకేతిక మహాసభ భారత్‌లో నిర్వహించబడటం గమనార్హం. గ్లోబల్ సౌత్ దేశాల తరపున భారత్ నాయకత్వాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. స్వదేశీ కృత్రిమ మేధ మిషన్ కింద 22 భారతీయ భాషల్లో శిక్షణ పొందిన 12 దేశీయ మేధా నమూనాలను ఈ సందర్భంగా ఆవిష్కరించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే రెండున్నర లక్షల మందికి పైగా దేశీయ, విదేశీ ప్రతినిధులు ముందస్తుగా నమోదు చేసుకోవడం ఈ మహాసభపై ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. కృత్రిమ మేధ రంగంలో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టే దిశగా ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలవనుంది.

# భారత్ ఘన విజయం



తొలి ఓవర్లలో పాకిస్తాన్ పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు నెమ్మదిగా వచ్చినా, ఓపెనర్ ఇషాన్ కిషన్ ఆత్మవిశ్వాసంతో ఆడుతూ దూకుడు పెంచాడు. కవర్ డ్రైవ్‌లు, పుల్ షాట్లు, భారీ సిక్సర్లతో ప్రేక్షకులను అలరించిన ఇషాన్ కిషన్ కేవలం 40 బంతుల్లో 77 పరుగులు సాధించి జట్టుకు బలమైన పునాది వేశాడు. అతనికి తోడుగా మరో ఓపెనర్ విలువైన భాగస్వామ్యం అందించడంతో పవర్‌ప్లేలో భారత్ మంచి స్కోరు సాధించింది.మధ్య ఓవర్లలో ఒకటి రెండు వికెట్లు పడినప్పటికీ, మధ్యవరుస బ్యాటర్లు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. సమయానుకూలంగా బౌండరీలు బాదుతూ, స్ట్రైక్ రొటేషన్ చేస్తూ స్కోరు వేగాన్ని నిలబెట్టారు. చివరి ఐదు ఓవర్లలో వేగం పెంచిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. టి20 ఫార్మాట్‌లో ఈ స్కోరు పోటీకి సరిపడేదిగా నిలిచింది.176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టుకు తొలి ఓవర్ నుంచే ఒత్తిడి మొదలైంది. భారత పేస్ దళం కచ్చితమైన లెంగ్త్, లైన్‌తో బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేసింది. బుమ్రా తన అనుభవాన్ని చూపిస్తూ కీలక సమయంలో టాప్ ఆర్డర్ వికెట్లు సాధించాడు. అతని యార్కర్లు, స్లోయర్ బంతులు పాకిస్తాన్ బ్యాటర్లను ఇబ్బందులకు గురి చేశాయి. మరోవైపు అక్షర్ స్పిన్ మాయతో మధ్య ఓవర్లలో వరుస దెబ్బలు కొట్టి పాకిస్తాన్‌ను గందరగోళంలోకి నెట్టాడు.వికెట్లు క్రమంగా పడిపోతుండటంతో పాకిస్తాన్ పరుగుల రేటు పడిపోయింది. భాగస్వామ్యాలు నిలవకపోవడం, ఒత్తిడిలో తప్పిదాలు చేయడం వల్ల వారు కోలుకోలేక పోయారు. భారత ఫీల్డర్లు చురుకుగా వ్యవహరించి కీలక క్యాచ్‌లు అందుకోవడంతో పాటు రన్‌ఔట్లు సృష్టించారు. చివరకు పాకిస్తాన్ జట్టు 114 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 61 పరుగుల భారీ విజయం లభించింది.

ఈ విజయంతో భారత్ గ్రూప్ దశలో అగ్రస్థానానికి బలమైన అడుగు వేసింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్‌లో క్రమశిక్షణ, ఫీల్డింగ్‌లో చురుకుదనం... మూడు విభాగాల్లోనూ సమగ్ర ప్రదర్శన ఇవ్వడం జట్టు విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. మ్యాచ్ ముగిసిన వెంటనే స్టేడియంలో భారత అభిమానుల సంబరాలు తారాస్థాయికి చేరాయి. దేశవ్యాప్తంగా కూడా జట్టు విజయాన్ని జరుపుకున్నారు.భారత్–పాకిస్తాన్ పోరు మరోసారి ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఉత్కంఠభరిత సమరంగా నిలిచింది. ఈ విజయం భారత్ జట్టుకు నైతిక బలం ఇచ్చేలా ఉండటమే కాకుండా, టోర్నీలో మిగతా మ్యాచ్‌లకు మరింత ఉత్సాహాన్ని నింపింది.






# అవిశ్వాసానికి వేళాయె

(మొదటి పేజి (తరువాయి)

తొలి రోజే స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించి ఓటింగ్ పూర్తి చేయాలని కేంద్రం వ్యూహరచన చేసింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఏప్రిల్ 2 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి.బడ్జెట్ రెండో దశలో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సభలో ఎటువంటి అంతరాయం లేకుండా తొలి రోజే అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే బడ్జెట్ తొలి దశ సమావేశాల్లో విపక్షాలు తీవ్ర నిరసనలతో సభ కార్యక్రమాలను అడ్డుకున్నాయి. అదే పరిస్థితి రెండో దశలోనూ కొనసాగవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది.అయితే సభలను నిరసనలతో అడ్డుకోవడం వల్ల విపక్షాలకే రాజకీయంగా నష్టం జరుగుతుందని మంత్రి రిజిజు పేర్కొన్నారు. విపక్ష పార్టీల్లో ఐక్యత లోపించిందని, అనేక చిన్న పార్టీలు అవిశ్వాస తీర్మానానికి సంతకాలు చేయలేదని ఆయన గుర్తుచేశారు. అలాగే తమ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలు కూడా ఈ తీర్మానానికి మద్దతివ్వడంలో ఆసక్తి చూపడం లేదని తెలిపారు.మొత్తం మీద స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశను రాజకీయంగా ఉత్కంఠభరితంగా మార్చింది. చర్చ, ఓటింగ్ ఫలితం దేశ రాజకీయాల్లో తదుపరి పరిణామాలకు దారితీయనుంది.

# మొదలైన ఎండ వేడి

(మొదటి పేజి (తరువాయి)

సాధారణ స్థాయిల కంటే చాలా ఎక్కువగా ఉందని వాతావరణ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఫిబ్రవరి 14న నమోదైన ఉష్ణోగ్రతల్లో నంద్యాల 34.6 డిగ్రీలతో అగ్రస్థానంలో నిలవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.ట్రోపో ఆవరణంలో గాలుల దిశ మార్పు ఈ అసాధారణ వేడికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఉత్తర, ఈశాన్య దిశల నుంచి గాలులు వీస్తుండగా, రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో తూర్పు గాలుల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ పరిణామాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా పొడిబారిపోయింది. పగటిపూట ఎండలు మండిపోతుండగా, రాత్రివేళల్లో మాత్రం చలి వణికిస్తోంది. రాయలసీమలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి నాలుగు డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని అంచనా. ఉత్తరాంధ్రలో కూడా రాబోయే రెండు రోజుల్లో చలి తీవ్రత రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా ఉండవచ్చని చెబుతున్నారు. తెల్లవారుజామున కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కమ్ముకోవడం గమనార్హం.వాతావరణంలో వస్తున్న ఈ ఆకస్మిక మార్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం వేళ వేడి గాలులు వీస్తుండటంతో డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి నాలుగు గంటల మధ్య అనవసరంగా బయటకు వెళ్లకుండా ఉండాలని సూచిస్తున్నారు. తగినంత మంచినీరు, పండ్ల రసాలు తీసుకోవడం అవసరమని పేర్కొంటున్నారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. మొత్తానికి రాష్ట్రంలో ఎండల సీజన్‌కు రంగం సిద్ధమైపోయింది. రాబోయే రోజుల్లో వేడి తీవ్రత మరింత పెరిగే అవకాశముండటంతో ప్రజలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.

# పరమశివుడి ఆశీస్సులుండాలి

(మొదటి పేజి (తరువాయి)

ముఖ్యంగా శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం, శ్రీకాళహస్తి వాయులింగ క్షేత్రంతో పాటు పంచారామ క్షేత్రాల ఆధ్యాత్మిక విశిష్టతను ప్రస్తావించారు. ఈ క్షేత్రాలు రాష్ట్ర ఆధ్యాత్మిక సంపదకు ప్రతీకలని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆలయాల పవిత్రతను కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 ప్రముఖ శైవ క్షేత్రాల్లో ప్రభుత్వం అధికారికంగా శివరాత్రి వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు. ఇది ప్రభుత్వ భక్తి భావానికి నిదర్శనమని చెప్పారు.భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఆయన వివరించారు. శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే కోటప్పకొండలో గిరి ప్రదక్షిణ మార్గం రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని చిన్న, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇషాన్ కిషన్ పెళ్లిపై స్పష్టత

న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 15

భారత క్రికెట్ జట్టు యువ ప్రతిభావంతుడు ఇషాన్ కిషన్ వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికరమైన వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటివరకు సామాజిక మాధ్యమాల్లో చర్చలకే పరిమితమైన ఆయన ప్రేమ వ్యవహారం ఇప్పుడు కుటుంబ సభ్యుల ధృవీకరణతో అధికారిక రూపం దాల్చింది. ఇషాన్ తాత అనురాగ్ పాండే స్వయంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, తన మనవడు రాజస్థాన్‌కు చెందిన మోడల్ అదితి హుండియాతో అనుబంధంలో ఉన్నట్టు స్పష్టం చేశారు.బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్‌కు చెందిన అనురాగ్ పాండే మాట్లాడుతూ, ఇషాన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తనతో పంచుకుంటాడని తెలిపారు. అదితి హుండియాపై తన అభిప్రాయాన్ని కూడా మనవడు స్పష్టంగా చెప్పాడని వెల్లడించారు. ఆమె వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, క్రమశిక్షణ తనకు ఎంతో నచ్చాయని ఇషాన్ చెప్పినట్టు ఆయన వివరించారు.కుటుంబంలో పాత సంప్రదాయాలకు కట్టుబడి ఉండే పరిస్థితులు గతంలో ఉండేవని, అయితే ఇప్పుడు కాలానుగుణంగా మార్పులను అంగీకరిస్తున్నామని అనురాగ్ పాండే పేర్కొన్నారు. పిల్లల నిర్ణయాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని, ముఖ్యంగా వివాహం వంటి జీవితాంత నిర్ణయాల్లో వారి అభిప్రాయమే ప్రాముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. సమాజం ఏమనుకుంటుందన్న దానికంటే ఇషాన్ సంతోషం తమకు ముఖ్యమని తేల్చిచెప్పారు.జైపూర్‌లో నివసిస్తున్న అదితి హుండియా మిస్ ఇండియా పోటీలో రన్నరప్‌గా నిలిచి మంచి గుర్తింపు పొందారు. మోడలింగ్ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆమె సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. ఇషాన్‌తో ఆమె పరిచయం కొంతకాలంగా కొనసాగుతుండగా, ఈ అనుబంధం పరస్పర అవగాహనతో మరింత బలపడినట్టు కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటికే ఇషాన్ పెద్ద అన్న తన ఇష్టప్రకారం వివాహం చేసుకున్నాడని, అదే విధానాన్ని ఇషాన్ విషయంలోనూ అనుసరిస్తామని అనురాగ్ పాండే పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు లేవని, సరైన సమయంలో పెళ్లి విషయమై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని సూచించారు.క్రీడా రంగంలో తన ప్రతిభతో అభిమానులను అలరిస్తున్న ఇషాన్ కిషన్, ఇప్పుడు వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నారు. ఆయన ప్రేమ వ్యవహారం కుటుంబ మద్దతుతో ముందుకు సాగుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇషాన్ జీవితంలో ఈ కొత్త అధ్యాయం విజయవంతంగా కొనసాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



ఆదివారం ఇంటింటికి వెళ్లి బిల్ కలెక్టర్లతో కలిసి వెళ్లి ప
న్ను వసూళ్లను పర్యవేక్షిస్తున్న ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్.

# ఇంటింటికి వెళ్లి పన్నుల వసూళ్లు

**ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
యాడికిలో ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్ పన్ను వసూళ్లను పరిశీలించారు. యాడికి మండలంలోని 14 పంచాయితీల ప్రజలు ఈనెల 15వ తేదీ లోగా ఇంటి, కుళాయి పన్నులు చెల్లించాలన్న పైఅధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో శశికళ నాలుగు రోజుల కిందటే విస్తృతంగా ప్రచారం చేశారు. ఆదివారం సెలవు రోజు అయినా ప్రజలు ఇంటి, కుళాయి పన్ను చెల్లించవచ్చని సూచించారు. ఈనెల 15లోగా 100 శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం బిల్ కలెక్టర్లు ఇంటింటికి తిరిగి పన్ను వసూలు చేశారు. ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్ బిల్ కలెక్టర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి పన్నుల వసూళ్లను పర్యవేక్షించారు. యాడికి మేజర్ పంచాయితీలో పన్నులు చాలా పెండింగ్‌లో ఉన్నాయని ప్రజలు పంచాయతీ బిల్ కలెక్టర్లు వచ్చినపుడు వెంటనే బిల్లు చెల్లించాలని కోరారు. కొందరు కొత్త బిల్ కలెక్టర్లు వచ్చారని, వారికి గుర్తింపు కార్డు ఇచ్చి పంపిస్తామని ప్రజలు గమనించి పంచాయతీ సిబ్బంది వచ్చిన వెంటనే ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్ కోరారు.



పూజలందుకున్న శ్రీ చిక్కనేశ్వర స్వామి మూలవిరాట్. పాతాళేశ్వర స్వామి

# శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

**భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని ఐదు పంచ శివాలయాలు స్వయంబేశ్వర స్వామి, శ్రీ చిక్కనేశ్వర స్వామి, సిద్దేశ్వర స్వామి, గారాల కంఠస్వామి, పాతాళ శివయ్య దేవాలయాలలో శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు ఆదివారం మారుమోగాయి. స్వామివారికి ఉదయం నుండి వివిధ రకాల పూజలైన గంగపూజ,అభిషేకాలు, అర్చనలు, హారతులు చేపట్టారు. తెల్లవారుజాము నుండి స్వామి దర్శనాలు అర్ధరాత్రి వరకు భక్తులలో పంచలింగాల. ఆలయాలను ప్రత్యేక పూలతో,విద్యుత్ దీపాలంకరణలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. హిందువులు తమ సంప్రదాయ దుస్తులను ధరించి స్వామివారికి నారికేలాలను సమర్పించి మంత్రపుష్పం అర్చన గోత్రనామాలు తమ మొక్కలను నెరవేర్చే స్వామివారికి తమ మొక్కలు విన్నవించుకున్నారు.
సాయంత్రం స్వామివారిలో నిజరూప దర్శనంతో మంగళహారతులతో ఆలయాలలో దర్శనం కోసం వందలాది భక్తులు క్యూ లైన్లు కట్టారు. స్వామి వారి దేవాలయం లోని ప్రాంగణమునందు మగువలు అఖండ దీపారాధన భజన కార్యక్రమం పల్లె వారిచే చిన్నపిల్లల కోలాటం కార్యక్రమాలు పల్లె వారిచే భజన కార్యక్రమాలు, చేపట్టారు. అనంతరం స్వామి వారి సేవలో భక్తజనులు భజన కార్యక్రమాలు హర హర మహాదేవ శంభో శంకర అనే నామంతో, శంకర కీర్తనలతో దేవాలయం ప్రాంగణం దద్దరిల్లింది. స్వామివారి భక్తి పాటలు ఆలపించారు.అనంతరం స్వామివారి ప్రసాదం,పానకం గుగుల్లువితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పోలీసు వారు భక్తజన మండలి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



స్వయంబేశ్వర స్వామి



భోగ లింగేశ్వర స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు పెళ్లి కానుకలు అందిస్తున్న శ్రీ చౌడేశ్వరి దేవి కమిటీ సభ్యులు, తొగట వీర సంఘం సభ్యులు

# భోగలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు

**తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
యాడికి మండల కేంద్రంలోని సంతమార్కెట్లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలోని పాత శివాలయంలో ఉన్న శ్రీ ప్రసన్న పార్వతి భోగలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు పెండ్లి కానుకలు సమర్పించారు. సోమవారం ఉదయం కళ్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలను అందించినట్లు వారు తెలిపారు. చౌడేశ్వరి దేవస్థానం నుండి పెద్దమ్మ గుడి పురవీధుల్లో శోభాయాత్రగా భాజా భజంత్రీలతో భజన చేసుకుంటూ సంఘ పెద్దలు పాత శివాలయానికి వెళ్లి శివపార్వతుల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



భోగ లింగేశ్వర స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు పెళ్లి కానుకలు అందిస్తున్న శ్రీ చౌడేశ్వరి దేవి కమిటీ సభ్యులు, తొగట వీర సంఘం సభ్యులు



శ్రీ శృంగేరి శంకర మఠంలో పూజలందుకున్న శివయ్య. శివ బాలయోగి మహారాజ్ మహారాజ్ ఆశ్రమంలో మంచు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం. టీటీడీ కల్యాణంలో పూజలు నిర్వహించిన దృశ్యం

# అనంత శివోహం ..

## పంచాక్షరి మంత్రంతో పునీతమైన అనంత

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో అనంత నగరం పునీతమైంది. ప్రతి శైవ క్షేత్రాలలోనూ, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ప్రాంగణాలలో శివోహం శివోహం అంటూ భక్తులు తన్మయత్వం నొందారు. నగరంలోశ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో శతరుద్ర మహా యాగం28 హోమ కుండములతో 108 దంపతులతో ఉదయం 6-30 గంటలకు ప్రారంభమై మధ్యానం 1 గంటకు మహా పూర్ణాహుతితో అత్యంత వైభవంగా ముగిసింది. ఉదయం అభిషేకాలు నిర్వహించారు. 6 అడుగుల అమర్‌నాథ్ మంచులింగాన్ని భక్తులు దర్శించుకున్నారు. రాత్రి శ్రీ అనంతేశ్వర మహాలింగానికి ు భక్తుల స్వహస్తములచే అఖండ భస్మాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రెసిడెంట్ అరవింద్ , వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజు , సెక్రెటరీ మల్లికార్జున, ట్రెజరర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ విశ్వనాథం శెట్టి, పాల్గొన్నారు.



హెచ్ ఎల్ సి కాలనీ శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారు సన్నిధానంలో పూజలు నిర్వహించిన దృశ్యం



టీటీడీ కల్యాణంలో విద్యార్థులకు కంకణ దారుణ చేస్తున్న దృశ్యం

ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో నందీశ్వరునిపై ఆదిదంపతులు ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యం కలగజేశారు. సాయంత్రం శివపార్వతులు వివిధ పుష్పమాలలతో బంగారు ఆభరణాలతో అలంకరించుకొని నందీశ్వరునిపై ఆశీనులు కాగా పుర ప్రజలు దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయం కార్యనిర్వహణ అధికారి నాగేంద్రుడు, చైర్మన్ నరేంద్ర చౌదరి లతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు
నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ వలి స్వామి ఆశ్రమం, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో శివరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం భక్తులు చాగంటి లత భాస్కర్ రెడ్డి గారు కుటుంబ సభ్యులు పుట్ట మట్టితో 1008 పార్సవ లింగాలను తయారు చేయగా వాటిని ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొని వచ్చారు. ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి విశేష పూజలను నిర్వహించారు. జాము పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బ రాజు విజయకుమార్ లింగాల మల్లికార్జున రామకృష్ణ నాగ ప్రసాద్ ఆనంద్ కుమార్ నాగభూషణం చంద్రశేఖర్ బాబు శివమ్మ ముత్యాలమ్మ అనూష మాధవి ఆలయ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం దేవనూరు సుందరం విజయ కుమార్ పాల్గొన్నారు.
తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో హిందూ ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. లక్ష పార్థవలింగాలకు భక్తులచే పూజలు నిర్వహించారు. అనంతరం వేకువజామున వాటిని జలంలో నిమజ్జనం చేశారు. విద్యార్థులకు కంకణ ధార రుద్రాక్షలు పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి కార్యక్రమంలో శ్రీపాద వేణు, నాగేశ్వరి బాబు, వేణు పాల్గొన్నారు. గీతా మందిరంలో భక్తులు స్వామికి క్షీరాభిషేకం నిర్వహించారు. పాతూరు లోని విరూపాక్ష ఆలయం విశేష పూజలను నిర్వహించారు.



శ్రీ మంజునాథ ఆలయంలో పూజలందుకున్న శివయ్య. ఒకటో రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో పూజలు నిర్వహించిన దృశ్యం. శివకోటిలో పూజలందుకున్న శివయ్య.

# శివ నామస్మరణతో మారుమోగిన భోగేశ్వర దేవాలయం

## వేలాదిమంది భక్తుల నడుమ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు .. స్వామి వారిని దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్ ..

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం శివనామస్మరణతో మారుమోగింది. ఆలయ కమిటీ కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య ఆద్వర్యంలో వేలాదిమంది భక్తుల మద్య ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అర్చకులు రామేశ్వరశర్మ, చంద్రమౌళి, అనిల్ వేకువజామున గణపతిపూజ, పుణ్యహవచనం, ఏకవార రుద్రాభిషేఖం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.శ్రీ భోగేశ్వరస్వామిని ఉదయం నుండి రాత్రి వరకూ వివిధ రూపాల్లో అలంకరించారు.
మూలవిరాట్ శ్రీ భోగేశ్వరస్వామిని ఎన్నో మహిమలను కనబరిచారని భక్తిభావంతో స్వామిని దర్శించుకుంటే అనుకున్న కోరికలన్నీ నెరవేరుతాయన్న నమ్మకంతో వేకువజామునుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వాములవారి కృపకు పాత్రులయ్యారు. సాయంత్రం స్వామి వారి ప్రత్యేక అలంకరణ దివ్య దర్శనం అనంతరం రాత్రి శ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన వేలాదిమంది భక్తుల రద్దీతో శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం కిటకిటలాడింది. శివ నామస్మరణ మారుమోగింది.

**స్వామి వారిని దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్ ..**
ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆపార్టీ శ్రేణులతో కలిసి శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. హిందువులు ఆచరించే ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి అని ఈ పర్వదినం ఆదివారం రోజున రావటం విశేషం అన్నారు. మనసా వాచా ఆ పరమేశ్వరుడిని స్మరిస్తూ జాగరణతో దైవానుభూతి పొందటమే ఈ పండుగ పరమార్థమని తెలియజేస్తూ శివయ్యకు భక్తులంటే ప్రీతి భక్తులకు శివుడంటే నమ్మకం అందుకే 'హరహర మహాదేవ' అంటూ భక్తులు స్తుతిస్తూ మహాశివరాత్రిని జరుపుకుంటారని వివరించారు. శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు పొందుతామని తెలియజేశారు. సంపాదించిన దానిలో కొంత సామాజికసేవ, నిరుపేదలను ఆదుకోవడానికి, ఆధ్యాత్మికతకు వినియోగించటం ద్వార మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందన్నారు. సేవాదృక్పథంతో ముందుకెళ్తే నిరంతరం పరమాత్ముని కృప మనపై ఉంటుందని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తామన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు గుమ్మనూరు ఈశ్వర్ కు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ భోగేశ్వరస్వామి



గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం. స్వామి వారిని దర్శించుకుంటున్న గుమ్మనూరు ఈశ్వర్





పేకాట స్థావరంపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

# డ్రోన్ కెమెరా సహాయంతో పేకాట స్థావరంపై దాడి

**ఎనిమిది మంది అరెస్ట్..**

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
గుత్తి మండల పరిధిలోని అబ్బేదొడ్డి గ్రామ శివారులోని కంప చెట్లలో నిర్వహించబడుతున్న పేకాట స్థావరంపై ఆదివారం గుత్తి పోలీసులు దాడులు దాడుల్లో గుత్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ మరియు ఏఎ అమీర్ ఖాన్ మరియు సిబ్బందితో కలసి విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు గ్రామ శివారులో డ్రోన్ కెమెరాను ఎగరవేసి సమాచారాన్ని సేకరించినట్లు గుత్తి ఎస్ఐ సురేష్ తెలిపారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను గుర్తించి పట్టుకొని వారి వద్ద నుంచి 13,200 సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు .

# వెలుగు యానిమేటర్ మృతి

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
కనేకల్ మండల పరిధిలోని బిదుర కొంతం గ్రామ వెలుగు యానిమేటర్ గా పనిచేస్తున్న వన్నూరు స్వామి(35) ఆదివారం స్వర్గస్తులయ్యారు. జ్వరంతో కొద్దిరోజులుగా బాధపడుతున్న ఆయన కర్ణాటకలోని బళ్ళారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వన్నూరు స్వామి మృతి పట్ల వెలుగు వి ఓ ఏ సంఘం సిఐటియు జిల్లా కమిటీ మృతుని కుటుంబానికి సానుభూతి,సంతాపం తెలపారు వివో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం నాగమణి క్లస్టర్ కార్యదర్శి శ్రీనివాసులు ప్రసాద్ వెంకటేశు లు సంతపం తెలిపారు. మృతుడు ఆకస్మాత్తుగా కాలం చేయడంతో బంధు వులు కన్నీరు మున్నీరయ్యారు ఉడకని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.





రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులుల

# శ్రీ రామేశ్వర స్వామి ఆలయం ముఖ ద్వారం ఏర్పాటుకు పయ్యావుల సోదరుల వితరణ

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
బెళుగుప్పలోని అరుదైన మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి ఆలయ ముఖ ద్వారం ఏర్పాటుకు పయ్యావుల సోదరులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు వితరణ అందిస్తున్నట్లు టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు. ఆదివారం మహాశివరాత్రి ని పురస్కరించుకుని శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం లో పాల్గొన్న టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ ఆలయం అభివృద్ధిలో భాగంగా స్వామివారి ఆలయ ముఖ ద్వారం ఏర్పాటు చేసేందుకు పయ్యావుల సోదరులు మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు వితరణ చేస్తారని టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య తెలిపారు. ఆలయం ముఖద్వారం ఏర్పాటుకు పయ్యావుల సోదరులు వితరణ చేయడంతో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పయ్యావుల సోదరులు మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులకు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

# నాయి బ్రాహ్మణులకు బడ్జెట్‌లో నిధులు కేటాయింపుపై హర్షం

**నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ...**

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
రాష్ట్ర బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపు పై రాష్ట్ర ప్రభుత్వానికి, నాయి బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారధ్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ లో నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా విద్యుత్ రాయితీ అమలుకు రూ. 50 కోట్లు కేటాయించడం హర్షణీయం. ఇందుకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కు కూడా నాయిబ్రాహ్మణుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ తెలిపారు..



# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒడిస్సా వలస కూలీ మృతి

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
బత్తలపల్లి మండలంలోని వేల్పుమడుగు బస్టాండ్ క్రాస్ వద్ద, సిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఓ వలస కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రం బలంగిర్ జిల్లా శిబతల గ్రామానికి చెందిన పరమేశ్ సాహు (57) జీవనోపాధి నిమిత్తం బత్తలపల్లికి వచ్చి ఇటుకల బట్టీలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి సమయంలో భోజనం కోసం సిల్క్ ఫ్యాక్టరీ పక్కన ఉన్న హోటల్‌కు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పరమేశ్ సాహు తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం ఇటుకల బట్టీ యజమాని దూదేకుల పీరా సాహెబ్ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒడిస్సా వాసి పరమేశ్ సాహు

# నేడు శివ పార్వతుల గిరిజా కళ్యాణ మహోత్సవం

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలోని మధూడి గ్రామంలో చోళ రాజుల కాలంలో వెలసిన మల్లేశ్వర స్వామి సన్నిధానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 7:45 నుండి జగన్మాత పార్వతీదేవి, పరమేశ్వరుల గిరిజా కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వేద బ్రహ్మశ్రీ ఉదయ్ కుమార్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం జరిగనున్న ఈ వేడుకను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళా భక్తురాలికి పసుపు కుంకుమ వడిబియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం నుండే స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం 'ఓం నమశ్శివాయ'అనే శివనామ స్మరణతో మారుమోగింది. రాత్రి 10 గంటలకు గంగపూజ స్వస్తి పుణ్యాహవాచనం పంచ కలశ ఏకాదశ రుద్ర స్థాపన 12 గంటలకు పార్వతీ పరమేశ్వర విగ్రహాలకు సంస్కారం మరియు నూతన విగ్రహాలకు రుద్రాభిషేకం పూజ రుద్ర హోమం నిర్వహించారు.



# భక్తిశ్రద్ధలతో మహాశివుడికి పూజలు

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
నల్లమాడ మండలంలోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు శివాలయాలకు చేరుకోవడంతో శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. నల్లమాడ , వంకర కుంట భవనాశిని ఆశ్రమం, రాగానిపల్లి గ్రామ శివాలయాల్లో ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు, రుద్రపారాయణాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పండితులు వివరించారు. పరమశివుడు లింగరూపంలో అవతరించిన పవిత్రమైన రాత్రిగా మహాశివరాత్రిని భావిస్తారని, ఈ రోజు ఉపవాస దీక్షలు, జాగరణ, రుద్రాభిషేకం చేయడం ద్వారా పాప పరిహారం కలిగి శివకృప లభిస్తుందని తెలిపారు. బిల్వదళార్చనకు ప్రత్యేక స్థానం ఉందని, శివనామస్మరణతో మనస్సుకు శాంతి చేకూరుతుందని వివరించారు.

ఈ నేపథ్యంలో ప్రత్యేక లింగాభిషేకాలు, మహామంగళహారతులు నిర్వహించగా భక్తులు భారీగా పాల్గొన్నారు. కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యాల కోసం శివుని ప్రార్థించారు. భజన మండళ్లు శివతత్వాన్ని కీర్తిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించాయి. రాగానిపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ముఖ్యంగా స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. శివరాత్రి మహా పర్వదినము సందర్భంగా గత కొద్ది రోజులకు ముందే ఆలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. పాత ఆలయాన్ని తొలగించి నూతన ఆలయాన్ని పునర్ నిర్మించడంతో మరింత ఘనంగా పూజలు జరిగాయి. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భవనాశిని ఆశ్రమం వద్ద వంకర కుంట సర్పంచ్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హాజరైన భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక యువకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై భక్తులకు తాగునీరు తదితర సదుపాయాలు కల్పించారు.


వంకర కుంట భవనాశిని ఆశ్రమంలో పూజలు అందుకుంటున్న శివుడు


శ్రీ మైలార లింగేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, గురవయ్యల ధోని పూజ

# ఘనంగా ఏడు కోట్ల శ్రీ మైలార లింగేశ్వరస్వామి ధోనిసేవ పూజ

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన ఏడు కోట్ల శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ధోని సేవను ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ మైలార లింగేశ్వర స్వామికి ప్రత్యేకంగా అభిషేకం, కుంకుమార్చన, వివిధ రకాల పూజలు చేసి, శ్రీ మైలార లింగేశ్వర స్వామికి పూలతో అలంకరణ చేశారు. ఆలయ ఆవరణలో శ్రీ మైలార లింగేశ్వర స్వామి ధోని సేవకు పాలు, అరటి పళ్ళు, ద్రాక్ష పళ్ళు, నెయ్యి తదితర వాటిని పళ్లెంలో వేసి అర్చకులు, గుర వయ్యలతో పూజలు నిర్వహించారు. గుర వయ్యలు ధోని సేవ చుట్టూ ఏడు కోట్ల మైలార లింగేశ్వర అంటూ ప్రదక్షణలు చేసి, ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి శ్రీ మైలార లింగేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. ఏడు కోట్ల శ్రీ మైలార లింగేశ్వర స్వామి ధోని సేవ కు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ మైలార లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం


శ్రీ మైలార లింగేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# అన్నదాసోహ కేంద్రానికి రూ. పదివేల వితరణ

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాసోహ కేంద్రానికి భక్తులకు ప్రసాదం నిమిత్తం కర్ణాటక రాష్ట్రం బడవనపల్లి పట్టణానికి చెందిన సిద్దేశ్వర దేవరాజ్ రూ,. 10 వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా మొదటి రోజు భక్తుల ప్రసాదం నిమిత్తం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాసోహ కమిటీ సభ్యులు వారికి శాలువాలు, పూలమాలతో సన్మానించి శ్రీ సిద్దేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు.


అన్నదాసోహ కేంద్రానికి రూ. పదివేలు అందిస్తున్న సిద్దేశ్వర దేవరాజ్

# అత్యంత సుందరంగా ముస్తాబైన శైవ క్షేత్రాలు

## ఆలయాలలో ప్రత్యేక పూజలు.. పోటెత్తిన భక్తులు..

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాలను మామిడి ఆకులు, అరటి తోరణాలు, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. మండలకేంద్రం లోని జడే శంకరేశ్వర స్వామి మధూడి వీరభద్రస్వామి మల్లేశ్వర స్వామి,ఇనగలూరు శివాలయం నరసంబూది శివాలయం తదితర ఆలయాల ముందు రంగు రంగుల విద్యుత్ దీపాలు శివుని చిత్రపటానికి విద్యుత్ దీపాల చారల అలంకరణలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలలో శివనామ స్మరణతో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆయా శివాలయాలలో అర్చకులు ఆదివారం వేకువజాము నుండే స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకం రంగురంగుల పూలతో ప్రత్యేక అలంకరణ మహానైవేద్యం సమర్పణ విశేష పూజ అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. జాగరణ చేసే భక్తులకు అల్పాహారం భజన హరికథ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో


విద్యుత్ దీపాలతో శివపార్వతుల చారలు


ప్రత్యేక అలంకరణలో జడే శంకరేశ్వర స్వామి

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మడకశిర మండలం కల్లుమర్రి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లోటి గ్రామంలో శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ నిర్వంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని, ఆయన విగ్రహం గ్రామంలో ఏర్పాటు కావడం మనందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, విద్య సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగరాజు, గ్రామ పెద్దలు నరసన్న,పెద్ద మూర్తి, మధుసూదన గౌడ్ , నారాయణప్ప, రంగనాథ్, మోహన్, మల్లికార్జున, భాద్రి,శివప్ప, మారుతీ దళిత నాయకులు గోవిందప్ప, నరసింహాప్ప, రామాంజప్ప, హనుమంతు, అనిల్, శంకరప్పా ప్రజలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న మండల పార్టీ కన్వీనర్ నాగరాజు


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలు అర్పిస్తున్న దృశ్యం. నాయకులను సన్మానించిన గ్రామస్తులు


కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు

# నీరకంఠాపురంలో వైభవంగా శివపార్వతుల గిరిజా కళ్యాణ మహోత్సవం

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
నీలకంఠంపురం దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జగన్మాత పార్వతీదేవి, పరమేశ్వరుల గిరిజా కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోక కళ్యాణార్థం జరిగిన ఈ వేడుకను తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ??ఉదయం నుండే స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం వేళ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా కళ్యాణ ఘట్టం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం 'ఓం నమశ్శివాయ' అనే శివనామ స్మరణతో మారుమోగింది.


సూపర్ 60 పరీక్షలను పర్యవేక్షిస్తున్న రత్నగిరి హెడ్ మాస్టర్ రవీంద్ర

# టెన్త్ విద్యార్థులకు సూపర్ 60 పరీక్షలు

## రత్నగిరి హెడ్ మాస్టర్ రవీంద్ర..

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఆర్డిటి ఆడిటోరియంలో ఆదివారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సూపర్ 60 పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ముఖ్యఅతిథిగా రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ 60 అగళి కేంద్రం కోఆర్డినేటరులు కృష్ణమూర్తి, ఆర్ రంగరాజు, ఉపాధ్యాయులు చిత్రలింగప్ప,పవన్, అరుణ,సరోజ, ఓంప్రసాద్,షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.


సూపర్ 60 పరీక్షలు రాస్తున్న టెన్త్ విద్యార్థులు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పుట్టపర్తి మండలం వీరజిన్నయ్య గారి పల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఓడిసి మండలానికి చెందిన వెంకటేష్ ద్విచక్ర వాహనంపై పుట్టపర్తి వైపు వెళ్తుండగా, అదే సమయంలో పుట్టపర్తి నుంచి నల్లమాడ మండలం బాసంవారి పల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థి గణేష్ తన స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంలో వస్తున్నాడు. వీరజిన్నయ్య గారి పల్లి వద్ద ఎదురెదురుగా వచ్చిన ఇరువురి వాహనాలు వేగంగా ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం చోటు చేసుకుంది. ఢీకొన్న ప్రభావం తీవ్రత అధికంగా ఉండటంతో వెంకటేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గణేష్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్తుండగానే గణేష్ కూడా మార్గమధ్యంలో మృతి చెందాడు.

ఒకవైపు కుటుంబానికి ఆధారంగా నిలిచిన వ్యక్తి, మరోవైపు చదువులో ముందుండి భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉన్న విద్యార్థి ప్రాణాలు ఒక్క క్షణంలోనే కోల్పోవడం ఇరువురి కుటుంబీకులను శోకసంద్రంలో ముంచేసింది. గణేష్ నల్లమాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. చదువులో చురుకుగా ఉండే అతను ఉపాధ్యాయుల అభిమానాన్ని సంపాదించుకున్నాడని పాఠశాల సిబ్బంది తెలిపారు. "ఇలాంటి విషాదం మా పాఠశాల చరిత్రలో అరుదు. మంచి విద్యార్థిని కోల్పోవడం మాకు తీరని లోటు" అంటూ ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేష్ కుటుంబ సభ్యులు ఘటనాస్థలికి చేరుకుని విలపించడంతో అక్కడున్నవారంతా భావోద్వేగానికి గురయ్యారు. పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మృతదేహాలను పోస్టుమార్టంకి తరలించారు. అతి వేగం, జాగ్రత్తల లోపం కారణంగా ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ద్విచక్ర వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, రక్షణ చర్యలు తీసుకుంటేనే ఇలాంటి విషాదాలను నివారించవచ్చని పోలీసులు తెలిపారు.


మృతి చెందిన వెంకటేష్


మృతి చెందిన గణేష్. విద్యార్థి గణేష్ ( ఫైల్ ఫోటో)

# ఉత్తమ కార్యకర్తగా బోయ శాంతప్పు ప్రశంసా పత్రం అందించిన నరవ

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామానికి చెందిన బోయ శాంతప్పు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన "ఉత్తమ కార్యకర్త"గా ప్రశంసా పత్రాన్ని ఆదివారం పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అందజేశారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.వా


ఉత్తమ కార్యకర్తగా బోయ శాంతపునకు ప్రశంసా పత్రం అందజేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి కులస్తులు మాజీ జడ్పిటిసి జక్కనగేని. వెంకటేశ్వర్లు , హొలగుంద. కోసిగయ్య ,తిమ్మప్పలు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వాల్మీకి కులస్తులు విద్య ఆర్థికంగా ఎదగాలంటే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో అసెంబ్లీ తీర్మానం చేశారని గుర్తు చేశారు అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండటం వల్ల డబుల్ ఇంజన్ సర్కార్లలో పార్లమెంటులో తీర్మానం, పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. పక్కనే కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీ సర్టిఫికెట్ తీసుకుంటున్నారని మన రాయలసీమలో మాత్రం పూర్తిగా వాల్మీకులు వెనుకబడ్డారన్నారు. ఎన్నో ఏళ్ల కల అయినా వాల్మీకుల ఎస్టీ జాబితా వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి బిల్లు పాస్ చేసి వాల్మీకులకు న్యాయం చేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకులు

# కోసిగిలో మహాశివరాత్రి వేడుకలు

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
కోసిగిలో వెలిసిన దేవాలయాల్లో ఘనంగా శివరాత్రి వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు దేవాలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగేఅగసనూరు గ్రామంలో వెలసిన శ్రీ శివరామప్ప స్వామి ఆలయం లో ప్రముఖ నాయకులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక శక్తి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి వేడుకలతో ఆలయ ప్రగానం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరం నెలకొంది. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లేష్, హనుమంతు, వీరేష్ ఆర్ఎంపీ, ఈశ్వర్, ఈరన్న, ఉసేని, ఈరేష్, నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు అందుకున్న శివరామప్ప స్వామి


సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీ నాయకులు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు

# ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. కాలనీలోని మంచోది ఆదాం, గుమ్మల ఆశన్న ఇళ్ల ముందు ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సొసైటీ ఛైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. రహదారి నిర్మాణంతో కాలనీవాసులకు మెరుగైన రాకపోక సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రతి కాలనీ, ప్రతి వీధిలో అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, రహదారి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్డే వీరేష్, దేవసహాయం, పెసలబండ రామన్న, కాలనీవాసులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఉదారత..

## రైతుకు టాక్టర్ గడ్డి అందించిన వైనం.. కృతజ్ఞతలు తెలిపిన రైతు ఈరన్న ..

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
కౌతాళం మండలం కేంద్రం ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న పెళ్ళవ ఈరన్న నిలువుంచిన గడ్డివామి నాలుగు రోజుల క్రితం మంటల్లో కాలిపోయింది. రైతుక దాదాపు 40 పశువులు ఉండడంతో వాటికి గడ్డి లేక చాలా ఇబ్బంది పడ్డాడు. దీంతో బాధిత రైతు తన కష్టాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డితో మొరపెట్టుకున్నాడు. వెంటనే స్పందించిన ఆయన సమస్య పరిష్కరించాలని కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనం దేశాయ్ ప్రహ్లాద ఆచారి, కౌతాళం సర్పంచ్



పాల్ దినకర్‌కు సూచించారు. దీంతో వారు కర్ణాటకలో ఉన్న చిక్‌బళ్లాపూర్ నుంచి ట్రాక్టర్ వరిగడ్డి తీసుకువచ్చి రైతు ఈరన్నకు అందించారు. ట్రాక్టర్ గడ్డి అందడంతో ఈరన్న, అతని కుటుంబసభ్యులు చాలా సంతోషపడ్డారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డి. ేశాయ్ ప్రహ్లాద ఆచారి, కౌతాళం సర్పంచ్ పాల్ , వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులకు రైతు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, మాజీ సర్పంచ్ అవతారం ఉప సర్పంచ్ తిక్కయ్య, మాజి హై స్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రాము, మండల నాయకులు రాజా నగర్ క్యాంప్ వెంకటరమరాజు,రామకృష్ణ, సమ్మద్, షుగరప్పా ఉమాపతి నాయుడు, వడ్డే చిన్న ఉస్సేని , చక్కెర శ్రీరామ్, వడ్డే నరసింహ, మఠ్రి స్వామి, ఎన్టీఆర్ నగర్ బాషా, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


గడ్డివాము కాలిపోయిన దృశ్యాలను పరిశీలిస్తున్న సర్పంచ్ పాల్ దినకర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు


ట్రాక్టర్ గడ్డి అందిస్తున్న వైకాపా నేతలు


అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న భక్తులు

# మహాశివరాత్రి వేళ.. గ్రామ దేవతలకు పట్టువస్త్రాల సమర్పణ

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పెద్దకడబూరు గ్రామంలో వెలసిన గ్రామ దేవతలు శ్రీ పెద్ద లక్ష్మమ్మ, చిన్న లక్ష్మమ్మ దేవీలకు మహా శివరాత్రి సందర్భంగా భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. శ్రీ విశ్వవాసు నామ సంవత్సర మాఘమాసం త్రయోదశి ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వాల్మీకి సోదరులు అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారికి పట్టు వస్త్రాలను మర్యాదపూర్వకంగా అందజేశారు. అనంతరం అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి, సంప్రదాయబద్ధంగా ఒడిబియ్యం సమర్పించి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందారు.


శ్రీ పెద్ద లక్ష్మమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు చేస్తున్న పూజారి నరసింహాచారి

# ఒంటరి మహిళకు సాయం

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
క్యాన్సర్‌తో ఇంటి పెద్దను కోల్పోయిన మహిళకు అండగా రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు నిలిచారు. ఆర్డిటి మధుసూదన్ 70 కేజీల బియ్యం రెండు చీరలు, ఆర్.బి వంక వినోద్ నాయక్ 25 కేజీల బియ్యం, బోయ కృష్ణ 25 కేజీల బియ్యం, కనేకల్ చాంద్ బాషా టీడీపీ కనేకల్ మండలం ఉప సర్పంచ్ నబి బాష, కణేకల్ సూర్య రిపోర్టర్ ప్రకాష్, విశాలాంధ్ర రిపోర్టర్ మురళి, ఐఐఎఫ్ఎల్ గోల్డ్ మేనేజర్ సమీర్, గవర్నమెంట్ హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ వరప్రసాద్ విలేకరులు మీడియా మిత్రులతో పాటు ఇతరులు మహిళ బ్యాంక్ అకౌంట్‌లో 10000 రూపాయలు జమచేశారు. మంగళవారం బియ్యం ఇతర వస్తువులు నేరుగా మహిళా ఇంటికి వెళ్లి అందజేస్తామన్నారు.
రాయదుర్గం మండలం ఓ గ్రామంలో భార్య, భర్త పాప బాబుతో సంతోషంగా ఉన్న కుటుంబంలో ఒక్కసారిగా తన భర్తకి క్యాన్సర్ నిర్ధారణ కావడంతో వారికి ఉన్న ఆస్తిని సైతం అమ్మేసి ఎన్నో హాస్పిటల్ చుట్టూ తిరిగిన చివరికి తన భర్త ప్రాణాలను కాపాడుకోలేక పోయింది ఒంటరి మహిళా కావడంతో ఇంట్లో పిల్లలు చదువుకు దూరమయ్యారు. ఆపన్నులు తమవంతు సాయం అందించాలని కోరారు.

# త్రయాంబకేశ్వర దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
కౌతాళం మండలం కేంద్రంలోని శ్రీ త్రయాంబకేశ్వర దేవాలయంలో ఆదివారం రోజు ఘనంగా శివరాత్రి వేడుకలు జరుపుకున్నారు.భక్తులు పెద్ద ఎత్తున శ్రీ త్రయాంబాకేశ్వర దేవాలయానికి తరలివచ్చారు. శివుడికి పూలు పండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు . ఉదయం 6 గంటల నుండి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. భక్తులు తండోపా తండాలుగా పాల్గొని శివపూజలు చేశారు. భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లి, శశి కుమార్, ఈరేషప్ప శివ స్వాములు మంజునాథ్, గౌడ, శ్రీశైలం, బసవరాజు పాల్గొన్నారు.


శ్రీ త్రయాంబకేశ్వర స్వామికి అలంకరణ


విద్యుత్ దీపాల వెలుగులో శ్రీ త్రయాంబకేశ్వర స్వామి ఆలయం. పూజలు నిర్వహించిన నాయకులు

# భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం మహా శివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆయా గ్రామాలలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తిశ్రద్ధల నడుమ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. పెద్దకడబూరులోని శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో అర్చకులు స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన అభిషేకాలు భక్తులను ఆధ్యాత్మిక భావావేశంలో ముంచెత్తాయి. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, హరహర మహాదేవ నినాదాలతో మార్మోగింది.


మహా శివరాత్రి సందర్భంగా శ్రీ పాతూరు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం


మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారి, భ్రమరాంబికాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పెళ్లి పందిరిని అలంకరించారు. రాత్రి 12 గంటలకు ఆలయ పెద్దలు నరవ రమాకాంతరెడ్డి, నరవ విరూపాక్షిరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాఘవరెడ్డి, కేశవాచారి ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్త మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక హారతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ విశేష కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



విశేషాలంకరణలో కాశీ విశ్వేశ్వర స్వామి

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** మండలంలోని రాజపేటలోని సోమేశ్వర స్వామి, విజలాపురంలో రంగనాథేశ్వర స్వామి, మండల కేంద్రంలో అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో శివనామస్మరణలతో మార్మోగాయి. ఆదివారం మహా శివరాత్రి పండుగ సందర్భంగా శివాలయాల్లో రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం వివిధ పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి పిండి నైవేద్యాలతో దీపాలు వెలిగించారు. ఆలయమంతా పచ్చ తోరణాలు, విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. సాయంత్రం భక్తి సినిమాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాత్రి జాగారం మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలు మండలంలోని గుంటూరు తాండాలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జయంతి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉత్సవాల నిర్వహించారు. ఆయన సేవలను గ్రామాల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, జిల్లా నేత నారాయణ చారి, మాజీ జెడ్పిటిసి బాలాజీ నాయక్, మండల టిడిపి అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు రామ్మూర్తి, వెంకటరామ గౌడు,జైఈ, బాలకృష్ణ, భాస్కర్, రవి నాయక్ ,మునీంద్ర నాయక్, చంద్రబాబు నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకుంటున్న నేతలు

# మహాశివుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

### ఘటిక సిద్దేశ్వరంలో మహా శివునికి అభిషేకాలు .. మహాశివరాత్రి ఏర్పాట్లు పట్ల హర్షం.. అన్న ప్రసాదాలు వడ్డించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి /సీతారాంపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** మహా శివుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదివారం నాడు ఘటిక సిద్దేశ్వరం లో శివలింగానికి అభిషేకాలు నిర్వహించి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి జాగారానికి వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అన్న ప్రసాదాలు వడ్డించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు నాయకులు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శివపార్వతుల కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు.



ఎమ్మెల్యే సురేష్‌ను సన్మానించిన నాయకులు



ఘటిక సిద్దేశ్వరంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సురేష్. అమ్మవారిని దర్శించుకుంటున్న దృశ్యం

# ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు

### మాజీ జడ్పీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్

**ఉదయగిరి /సీతారాంపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారాంపురం మండలంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం ఘటిక సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా వేద పండితుల మధ్య అభిషేకాలు, పూజలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన వేద పండితుల నడుమ మహాశివునికి ప్రత్యేక అభిషేకాలు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొని మహాశివుని ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం వేద పండితులతో స్వామివారి తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులతో దీవెనలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లిపోగు రాజా, ఉడతా సుమన్ ,చల్ల కొలుసు, రమణయ్య ఎస్ లక్ష్మయ్య అంబటి మస్తాన్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘటిక సిద్దేశ్వరంలో పూజలు చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్



మాజీ జడ్పీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్‌ను సన్మానించిన దృశ్యం



అలంకరణలో ఉత్సవ మూర్తులు

## శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**టి.సుండుపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం టి సుండుపల్లె మండలంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలన్ని శివనామస్మరణతో మారుమోగాయి. తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి, సుండుపల్లె విరూపాక్షేశ్వర స్వామి, చింతలయ్య గారి పల్లె సిద్ధేశ్వర స్వామి, పించా కురవపల్లి మల్లికార్జున స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు,లోక కళ్యాణార్థం శివపార్వతుల శాంతి కళ్యాణం వేద ప్రకారం అర్చక స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో భక్తిశ్రద్ధలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మండలవ్యాప్తంగా శివాలయాల్లో భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండల వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో తీర్థ ప్రసాదాల వినియోగం, అన్నప్రసాద సంతర్పణ నిర్వహించారు.లింగోద్భవ సమయంలో శివ లింగాలకు ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు



శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వామి

## ధర్మ బిక్షం జయంతి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** అనంతపరంలో రాష్ట్ర కార్యాలయంలో ఏపీ ఈడిగ కల్లుగీత కార్మికుల సంఘం కార్యాలయంలో ధర్మ బిక్షం జయంతి సందర్భంగా సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ సాధారణమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన ధర్మ బిక్షం విద్యార్థి దశ నుంచే ప్రజా పోరాటాలకు శ్రీకారం చుట్టి, మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా సేవలందించిన మహానుభావులు అన్నారు. కార్మిక వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. జిల్లాలో పలుమార్లు పర్యటిస్తూ, కూడేరు మండలం కమ్మూరు తదితర ప్రాంతాల్లో కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేసి వారికి సామాజిక భద్రత కల్పించే దిశగా కూడ కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గండ్లూరి నాగభూషణ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల వేణుగోపాల్ ట్రెజరీ తుమ్మల నారాయణస్వామి జుజ నంబర్ కొడతాల సూరిబాబు జై కృష్ణ పరకాల వెంకటేష్ నీళ్ల రామాంజనేయులు పరకాల వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రాకు వెళ్తున్న ఫజులుకు ఘన సన్మానం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** యాడికి మండల కేంద్రంలోని కుంటకట్ట మెయిన్ బజార్‌లో నివాసముంటున్న బంగారు పని వ్యాపారస్తుడు షేక్ ఫజుల్, ఆయన భార్య సోమవారం ఉమ్రాకు వెళుతున్నడంతో ఆదివారం మిత్రులు ముస్లిం సోదరులు పూలహారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మౌలాలి, సీఎం బాష, ఇస్మాయిల్, రఫీ, అమీర్, హనీఫ్ రజాక్, నూర్ బాషా. షాహిద్, బాష మాట్లాడుతూ ప్రతి ముస్లిం తన జీవితంలో ఒక్కసారైనా మక్కాకి వెళ్లి రావాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. తమ మిత్రుడు మక్కాను దర్శించుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువులు తోపాటు ముస్లిం సోదరులు మౌలాలి, హనీఫ్, అమీర్, సీఎం బాష, డి బాష, షేక్షావలి, మొహమ్మద్, మాజీ కో ఆప్షన్ ఆప్షన్ సభ్యులు నూర్ బాషా, కొలిమి ఖాజా. మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



ఉమ్రాకు వెళ్తున్న ఫజులుకు ఘన సన్మానం చేస్తున్న మిత్రులు, బంధువులు

# శివనామస్మరణతో మారుమోగిన పశ్చిమ శైవ క్షేత్రాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు.. అడుగడుగునా మొహరించిన పోలీస్ బలగాలు..

**మదనపల్లె (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** హరహర మహాదేవ శంభోశంకర.. ఓం నమశ్శివాయ.. అంటూ శివ నామస్మరణంతో అన్నమయ్య మదనపల్లె జిల్లాలోని శైవక్షేత్రాలు మారుమ్రోగాయి. మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఆదివారం వేకువజామున శైవక్షేత్రాలలో రుద్రాభిషేకం, అభిషేకాలు, స్వామి అమ్మవార్ల ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం కల్పించారు. అదేవిధంగా రుద్రహోమం, సుదర్శన హోమం, మన్యసూక్త హోమం, లఘుపూర్ణాహుతి ఆగమ వేదపండితుల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హారతి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 6గంటలకు శ్రీ యోగభోగేశ్వర స్వామి అమ్మవారి కల్యాణోత్సవం, అదేవిధంగా రాత్రి 8గంటలకు శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పపల్లకిలో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని బర్మావీధిలో బ్రహ్మసూత్రంతో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం, నీరుగట్టువారిపల్లి బైపాస్‌రోడ్‌లో వెలసిన శ్రీజలకంఠేశ్వర స్వామి ఆలయం, చీకలిగుట్ట ప్రాంతంలో వెలసిన శివాలయం, సీటీఎం రోడ్డు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, మదనపల్లె మున్సిపల్ కార్యలయంలో వెలసిన శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిమ్మనపల్లె మండలం తవళం పంచాయతీ అటవీప్రాంతంలో వెలసిన శ్రీ నేల మల్లేశ్వరస్వామి ఆలయం, తంబళ్లపల్లె మండలంలో వెలసిన మల్లయ్యకొండ శ్రీ మల్లికార్జున స్వామి, అంగళ్ళులో వెలసిన శ్రీమల్లయ్యకొండ, మదనపల్లె మండలం వేంపల్లి పంచాయతీలో వెలసిన మల్లయ్యకొండ శ్రీ మల్లికార్జున స్వామివారికి శివభక్తులు వేలసంఖ్యలో ఇరుముడులు చెల్లించారు. భక్తులు జాగారం సందర్భంగా జిల్లా ఎస్పీ దీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు ప్రముఖ శైవక్షేత్రాల వద్ద, పట్టణంలోని ప్రదాన కూడళ్ళ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



శైవక్షేత్రాలలో ప్రత్యేక అలంకరణలతో దర్శనం ఇస్తున్న సోమేశ్వరుడు, యోగభోగేశ్వరుడు, మల్లికార్జునుడు, నేలమల్లేశ్వరుడు



కోన రామలింగేశ్వర స్వామి, పార్వతీ సమేత కోన రామలింగేశ్వర స్వామి . కోనేరు

# కోన రామలింగడు.. కొర్ర గింజంత ఎక్కువే...

### ఘనంగా మహాశివంతి పూజలు.. నేడుకళ్యాణోత్సవం. రథోత్సవం..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :** యాడికి మండలం కోనలో వెలిసిన కోన రామలింగేశ్వరుడు కోటి లింగాల కంటే కొర్ర గింజంత ఎక్కువే అనే నానుడి పూర్వం నుంచి ప్రచారంలో ఉంది. ఇక్కడ శివలింగం స్వయంభువు అని, ప రశురాముడు ప్రతిష్టించానే కథనాలు ఉన్నాయి. దాదాపు 20 ఏళ్ల కిందట కొందరు దుండగులు శివలింగంపగలగొట్టడానికి ప్రయత్నించగా తగిలిన దెబ్బలు కనుమరుగై పోతుండడం స్వామి వారి మహత్యానికి నిదర్శనమని గ్రామస్తులు చెబుతున్నారు. కర్నూలు, అనంతపురం జిల్లా సరిహద్దులుగా ఉన్న ఈ ప్రాంతంతో పురాతన శివాలయం ఉండడంతో రెండు జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు శివరాత్రి జరిగే తిరునాళ్లకు తరలివచ్చారు. శివరాత్రి రోజు ఇక్కడ కోనేటిలో స్నానమాచరించి స్వామివారికి దర్శించుకుని సాయంత్రం జరిగే రథోత్సవంలో పాల్గొంటేనే పరిపూర్ణ శివ దర్శనం పూర్తయినట్టుగా భక్తులు భావిస్తారు. ప్రతియేటా మాఘమాసం ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా పార్వతీ పరమేశ్వరులకు మహా రుద్రాభిషేకం నిర్వహించారు. భక్త జనం మధ్య వైభవంగా కళ్యాణోత్సవం. రథోత్సవం నిర్వహిస్తారు.

కోన రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని సోమవారం శివపార్వతులకు కళ్యాణోత్సవం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పెద్దలు తెలిపారు. ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ ప్రసన్న పార్వతి రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మహా రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు.. రాత్రి ధ్వజా రోహణం, నంది వాహనం, రాయబారం నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. రెండు గంటల నుండి అందంగా పూలమాలలతో అలంకరించిన రథంపై స్వామి వారిని ఉంచి శివ నామస్మరణతో భక్తులు రథాన్ని లాగుతారు. మంగళవారం స్వామి వారి వసంతోత్సవం మధ్యాహ్నం, అన్నదాన కార్యక్రమం ఉంటాయి. రథోత్సవంలో రాయలచెరువు వేదవతి స్కూల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుట్టుపక్కల పరిశ భ్రత నీటి సౌకర్యం కోనేరి పరిశుభ్రత మరమ్మతులు చేశారు.



కోన రామలింగేశ్వర స్వామి రథం



కోన రామలింగేశ్వర స్వామి ఆలయం. కోనలో ఏపకప పెద్ద ఊడల మర్రిచెట్టు



స్వామి అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు



శ్రీశైలం ఆలయంలో పాగాలంకరణ నిర్వహించిన దృశ్యం

# శ్రీశైలం శివమయం ..

### భక్తులతో నిండిన శ్రీశైలం వీధులు..

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ నలుమూలల నుండి భక్తులు శివ స్వాములు శ్రీశైలం చేరుకోవడంతో శ్రీశైలం కిటకిటలాడుతోంది. అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడంతో శ్రీశైల పురవీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి . పాతాళ పుణ్య స్థానాల ఆచరించి స్వామి అమ్మ వాళ్ళని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. మహాశివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు శ్రీశైలానికి పోటెత్తారు సుమారు లక్షా 50 వేల మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లు దర్శించుకున్నారని అంచనా






పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# వేడుకగా సాగిన పాగాలంకరణ ఘట్టం

## మల్లికార్జునుడికి లింగోద్భావకాల మహా రుద్రాభిషేకం ...

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీ మల్లికార్జున స్వామి వారికి లింగోధ్భవకాల మహారుద్రాభిషేకం అర్చక స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభమైన వెంటనే పాగాలంకరణ చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది. మన వివాహాలలో పెండ్లికుమారునికి తలపాగ చుట్టడం ఒక సంప్రదాయం. ఈ ఆచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ ఆనవాయితీ కొనసాగుతోంది. ఈ పాగా స్వామివారి గర్భాలయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించారు. పాగాలను సమర్పించే భక్తులు నియమంతో భక్తిని మేళవించి సంవత్సరంలో 365 మూరల పొడవుతో ఈ పాగాను నేస్తారు. ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తాడు. దిగంబరుడై పాగాను అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకొన్న పని. రాత్రి 10 గంటల నుండి ప్రకాశం జిల్లా చీరాల మండలం హస్తినాపుర గ్రామానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు తనయుడు పృథ్వీ సుబ్బారావు స్వయంగా తెచ్చిన పాగాతో పాటు ఇతర భక్తులు సమర్పించిన పాగాలను స్వామివారికి అలంకరించాడు. పాగాలంకరణ సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి పరిమిత సంఖ్యలో అనుమతించారు. పాగాలంకరణ అనంతరం భక్తులని పాగాలంకరణ చూసేందుకు అనుమతించారు.



అశీనులైన పార్వతీ పరమేశ్వరులు

**కమనీయం శివపార్వతుల కళ్యాణం ..**

మహాశివరాత్రి పర్వదినం నాడు పాగలంకరణ అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అక్కమహాదేవి అలంకార మండపంలో కల్యాణోత్సవం ఎంతో వైభవంగా



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

నిర్వహించారు.ఆదివారం రాత్రి 12 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు. కనుల పండువగా జరిగిన ఈ కల్యాణోత్సవంలో స్వామివారు పట్టువస్త్రాన్ని ధరించి, తలపై ఒకవైపు గంగమ్మను, మరొకవైపు నెలవంకను, మెడలో అభరణాలు, నుదుట విభూతి రేఖలను, పట్టువస్త్రాలను ధరించి పెండ్లికుమారుడుగా ముస్తాబు కాగా అమ్మవారు పట్టువస్త్రాలను ధరించి, నుదుట కల్యాణ తిలకాన్ని, బుగ్గన చుక్కను, సర్వాభరణాలను ధరించి పెండ్లికుమార్తె అయి స్వామికి సరిజోడనిపించారు. మంగళతూర్యనాదాలతో, వేదమంత్రాల నడుమ నేత్రానందంగా ఈ కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ



కళ్యాణోత్సవంలో మాంగళ్యం చూపుతున్న అర్చకులు

కల్యాణోత్సవంలో లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ముందుగా అర్చకస్వాములు కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠించారు. తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతిపూజ జరిపించారు. ఆ తరువాత వృద్ధి అభ్యుదయాల కోసం పుణ్యాహవచనం తరువాత కంకణపూజను అనంతరం యజ్ఞోపవీతపూజ చేసి స్వామివారికి కంకణధార, యజ్ఞోపవీతధారణ అనంతరం సప్త ఋషుల ప్రార్ధన చేసి కన్యావరణ మంత్రాలను పఠించారు. ఆ తరువాత స్వామివారికి వరపూజను స్వామి అమ్మవార్ల ప్రవర పఠనాన్ని చేయించారు. స్వామివారికి మధువర్కం సమర్పించబడి, శ్రీస్వామిఅమ్మవార్లకు వస్త్రాలను సమర్పించి తరువాత బాషికధారణ కార్యక్రమం జరిగింది. తదనంతరం గౌరీపూజ జరిపించారు. స్వామిఅమ్మవార్ల మధ్య తెర సెల్లను ఏర్పరచి మహాసంకల్ప పఠనం చేయించారు. అనంతరం సుముహూర్త సమయంలో స్వామిఅమ్మవార్లకు జీలకర్ర, బెల్లం సమర్పించారు. ఆ తరువాత మాంగల్యపూజను జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ జరిపించారు. తరువాత తలంబ్రాలు, బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేశానేజ ఈ విశేష కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీశైలం శ్రీశైలం పురవీధుల్లో ప్రభోత్సవం నిర్వహిస్తున్న అధికారులు

# వైభవంగా ప్రభోత్సవం

## నంది వాహనంపై విహరించిన శివపార్వతులు..


**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రభోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. ప్రభకు కూడా పలు రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు భారీగా ప్రభోత్సవాన్ని తిలకించారు.

**నంది వాహన సేవ..**


మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారు నంది వాహన పై భక్తులకు దర్శనమిచ్చారు అక్కమహాదేవి అలంకరణమండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక పూలతో నూతన వస్త్రాలతో అలంకరింపజేయించి అలంకరణ పూజలను అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళారతులు ఇచ్చి ఆలయ ఉత్సవం నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ విద్యుత్ దీప కాంతులు నడుమ కళాకారుల విన్యాసాల నడుమ ఆలయ ఉత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రభోత్సవంలో పాల్గొన్న భక్తులు



నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం





కోలాటం ఆడుతున్న మహిళలు



బెళుగుప్పలో మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి
ఎర్రగుడిలో శ్రీ రామలింగేశ్వర స్వామి

# గ్రామ గ్రామాన మహాశివరాత్రి ఉత్సవాలు

### మారుమోగిన శివశివ శంకర హర హర శంకర నామస్మరణ..

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మహాశివరాత్రిని పురస్కరించుకుని బెళుగుప్ప మండలంలోని వివిధ గ్రామాలలోని శైవ క్షేత్రాలలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బెళుగుప్పలోని మరకతలింగ శ్రీ రామేశ్వర స్వామి ఆలయం, శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం, శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయం, ఎర్రగుడిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, తగ్గుపర్తి లోనే శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం, నక్కలపల్లి లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, శీర్పి లోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయాలలో స్వామివార్లకు ప్రత్యేకంగా పంచామృత రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. రాత్రికి భజనలు నిర్వహించారు. భక్తులు రాత్రి శివనామ స్మరణం చేస్తూ జాగరణ చేశారు. లింగోద్భావ కాలంలో స్వామివారికి పంచామృత అభిషేకం చేశారు..



శ్రీ నగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ నగరేశ్వర స్వామి
శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయంలో శ్రీ మంజునాథ స్వామి





శ్రీ పరమేశ్వరుడి ఉత్సవమూర్తిని పల్లకిలో తీసుకువస్తున్న బెళుగుప్ప ఆకర్ష రెడ్డి కుటుంబ సభ్యులు. శ్రీ పార్వతీదేవి ఉత్సవమూర్తిని తీసుకువస్తున్న ఆవులెన్న గ్రామానికి చెందిన శ్రీరాములు కుటుంబం. దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు..



శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య కుటుంబ సభ్యులు

# హర హర మహాదేవ.. శంభో శంకర...

## శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు.. మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు.. శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం.. ఉత్సవ మూర్తుల ఊరేగింపు..

బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 15 :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బెళుగుప్ప మండలంలోని వివిధ గ్రామాలలోని కొలువైన శ్రీ పరమేశ్వరుడి శివాలయాలలో భక్తుల శివనామ స్మరణంతో మార్మోగింది. మండల కేంద్రమైన బెళుగుప్ప లో కొలువైన అతి పురాతనమైన, అరుదైన మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మదన్మోహన్ స్వామి, వంశ పార్యంపర అర్చకులు మఠం తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయమే పుణ్యాహవాచనాది, అనంతరం మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామికి పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం, బిల్వర్చన, నైవేద్యం మహామంగళ హారతి స్వామివారిని బెంగళూరు నుంచి తెచ్చిన వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వధువు పార్వతీదేవి తరపున ఆవులెన్న గ్రామానికి చెందిన శ్రీరాములు, విద్యావతి, వరుడు తరపున బెళుగుప్పకు చెందిన ఆకర్ష్ రెడ్డి, సూర్య తేజ లు సాంప్రదాయబద్ధంగా వధూవరులు శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో కళ్యాణమంటపానికి పల్లకిలో తీసుకువచ్చారు. వందలాదిమంది భక్తుల నడుమ శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు ముత్యాల తలంబ్రాలు వేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ఉంచి గ్రామంలో పురవీధుల గుండా భజనలతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రికి భక్తులు భజనలు చేస్తూ, రాత్రి 11 గంటల నుండి లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు శివనామ స్మరణంతో జాగరణ చేశారు.మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతోను విద్యుత్ దీపాలంకరణతో ఎంతో సుందరంగా అలంకరించారు.




ప్రత్యేక అలంకరణలో మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి.
పురవీధుల గుండా శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం.





అశేష భక్తుల నడుమ అత్యంత వైభవంగా, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు. పాల్గొన్న భక్తులు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు...

## శ్రీ రామేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి ఏటా లక్ష వితరణ

*గత ఏడాది జ్యోతిర్లింగాల మంటపం ఏర్పాటుకు లక్ష వితరణ.. టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య..*

బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 15 :

బెళుగుప్పలోని అరుదైన మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి తన జీవితాంతం ప్రతి ఏటా ఒక లక్ష రూపాయలు వితరణ చేస్తున్నట్లు టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, భార్య ఈశ్వరమ్మ, కూతురు స్నేహ, అల్లుడు అనిల్ కుటుంబ సభ్యులతో కలసి మరకత లింగ శ్రీ రామేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవంలో పాల్గొని ఈ ఏడాది నుంచి శ్రీ రామేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి తన జీవితాంతం ప్రతి ఏటా లక్ష రూపాయల వితరణ చేస్తానని, ఈ ఏడాది వితరణ ఒక లక్ష రూపాయల చెక్కును ఆలయ అర్చకులు మఠం తిప్పేస్వామి, వేద పండితులు మదన్మోహన్ స్వామి, అభివృద్ధి కమిటీ సభ్యులు ధనుంజయ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు ఈశ్వరప్ప లకు అందజేశారు. టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య ఆలయ అభివృద్ధిలో భాగంగానే గత ఏడాది మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జ్యోతిర్లింగాల మంటపం నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయలను ఇదివరకే అందజేశారు. శిల్పి వ్యక్తిగత కారణంగా ఆలస్యమైందని తొందర్లోనే జ్యోతిర్లింగం మంటపం ఏర్పాటును ప్రారంభిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి తన వంతు ప్రతి ఏటా లక్ష రూపాయల వితరణ చేసిన టీడీపీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య ను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వేద పండితుల మదన్మోహన్ స్వామి చేత ఆశీర్వచనాలు చేసి, ప్రసాదాలు అందించి సన్మానించారు..



లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్న టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు.



స్వామివారి ప్రసాదాన్ని అందించిన కమిటీ సభ్యులు

# బంజారాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడిఉంది

## ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలు.. మంతి సత్య కుమార్ యాదవ్.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :

మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ సమీపంలో గల సేవాగడ్‌లో జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాల్లో రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ , అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఉత్సవాల్లో పాల్గొనడానికి విచ్చేసిన వారికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సొంత సేవలను ఆరోజు జయంతోత్సవ కమిటీ సభ్యులు అఖిలభారత బంజారా సేవా సమితి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. రాష్ట్రంలోని బంజారాల సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బంజారాలను పట్టించుకోలేదని కేంద్రంలోనూ రాష్టంలోనూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆస్థాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి అన్ని వారు గల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందన్నారు. సేవా ఘడ్ ను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సంతోష్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను వివరిస్తూ ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు సంత సేవలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో పాల్గొనటానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కూడా అఖిల భారత బంజారాలకు పాటు కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర నుండి కూడా బంజారా పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సందర్శకులతో భక్తులతో కిటకిటలాడింది. మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ప్రశాంతంగా ముంగియడంతో ప్రభుత్వ శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



సేవలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్




సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ . ఎంపీకి సేవాలాల్ మహారాజ్ మెమొంటో అందజేస్తున్న నిర్వాహకులు

# మహాదేవ... సదాశివ...

## వైభవంగా శివరాత్రి వేడుకలు.. గవి సిద్దేశ్వర, పశుపతి నాథ స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు.. పోలీసుల భారీ బందోబస్తు ..

రాయదుర్గం /డి.హిరేహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 15 :

అత్యంత పవిత్రమైన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రాయదుర్గం నియోజకవర్గం లోని పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి పురాతన చెందిన శివాలయాల్లో "శంభో శంకర సదాశివ అంబుజ నయన నారాయణ" శివనామ స్మరణతో భక్తులతో ఆలయాలు మారు మ్రోగాయి. ముఖ్యంగా అత్యంత పురాతన దేవాలయాల్లో పశుపతి నాథ స్వామి గవి సిద్దేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులతో నిండిపోయింది. ఓం . నమః శివాయ నామస్మరణంతో ఆలయాల ప్రతిధ్వనించాయి. మహాశివరాత్రి పర్వదినాన ఆలయాల్లో శివనామ సంకీర్తనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా రాయదుర్గం నియోజకవర్గం లోని దండిన హిరేహాల్ మండలం కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న చుట్టూ కొండల మధ్య అటవీ ప్రాంతంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామి దేవాలయానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా కర్ణాటక ప్రాంతం దావనగిరి చిత్రదుర్గ బెంగళూరు హోస్పేట హుబ్లీ రాయచూర్ తదితర పట్టణాల నుండి వేలాదిమంది భక్తుల తరలివచ్చారు. మరి కొంతమంది భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి వందల కిలోమీటర్ల నుండి పాదయాత్రంగా తరలివచ్చి గవిద్దేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మరి కొంతమంది బళ్లారి అనంతపురం పట్టణాల చెందిన భక్తులు బళ్లారి- బెంగళూరు జాతీయ రహదారి నుండి డి హిరేహాల్ గ్రామం మీదుగా దాదాపు 11 కిలోమీటర్లు నడుచుకుంటూ అర్ధరాత్రి గవి ద్దేశ్వర ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. పాదయాత్రగా వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా కళ్యాణ్ దుర్గం డి.ఎస్.పి రవికుమార్ ఆదేశాలతో రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కే వెంకటరమణ ఆధ్వర్యంలో డి హిరేహాల్ బొమ్మనహల్ కనేకల్ గుమ్మగట్ట మండలాల ఎస్సైలు గురు ప్రసాద్ రెడ్డి నబి రసూల్ నాగ మధు చిన్న రాయుడు ఆధ్వర్యంలో దాదాపు 40 మంది పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. జాతీయ రహదారి నుండి 11 కిలోమీటర్లు దూరం లో ఉన్న గవి సిద్దేశ్వర స్వామి దేవాలయానికి రెండు మార్గాలు ద్వారా భక్తులు రావడంతో ఆదివారం సాయంత్రం నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. అలాగే రాయదుర్గం మండలం పరిధిలోని చదం గొల్లల దొడ్డి గ్రామం సమీపంలో లింగాల బండ కొండపై వెలసిన పశు పతి నాథ ఆలయం (పంచముఖ లింగేశ్వర స్వామి) దర్శనానికి ఉదయం నుండి అనూహ్య రీతిలో భక్తులు తల్లి రావడంతో లింగాల బండ కొండంతా శివనామ స్మరణతో భక్తులతో మారు మ్రోగింది. ఉదయం నుండి పశుపతినాథ స్వామివారికి బిల్వర్చన పంచామృతాభిషేకం పుష్పాలంకరణ మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. అలాగే రాయదుర్గం పట్టణంలోని స్వయం ఉద్భవ మూర్తి జమ్ముకేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అలాగే నీలకంఠేశ్వర స్వామి హటకేశ్వర స్వామి రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన రాయదుర్గం పట్టణంలోని శివాలయాలకు వస్తున్న భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని రాయదుర్గం అర్బన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రోన్ సౌకర్యంతో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా భక్తులతో శివ నామస్మరణం జపంతో అలాగే ఆధ్యాత్మిక వాతావరణం లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా పశుపతి నాథ దేవాలయం జంబుకేశ్వర దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



భక్తులకు దర్శనం ఇస్తున్న గవి సిద్దేశ్వరుడు



ప్రసాదం తీసుకుంటున్న రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ, డి. హిరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



పశుపతి నాథ స్వామి దేవాలయంలో స్వామివారి దర్శనం చేసుకుంటున్న భక్తులు




పశుపతినాథ స్వామివారి దర్శనం కోసం కొండఎక్కి వస్తున్న భక్తులు. గవి సిద్దేశ్వర స్వామి ఆలయంలో 101 శివలింగాలకు ప్రత్యేక పూజలు స



శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరులు జయప్ప చంద్రప్ప , పార్టీ నాయకులు కార్యకర్తలు

# హేమావతి అన్నదాసోహం కేంద్రానికి 101 బియ్యం సంచులు వితరణ

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలో హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చిన భక్తాదుల కోసం అన్నదాసోహానికి 101 బియ్యం సంచులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వారి సోదరులు జయప్ప ,చంద్రప్ప అందజేశారు. ప్రతిరోజు వచ్చే భక్తులకు ప్రసాదం అందించాలని అన్నదాసోహ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హేమావతి క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి ,ఎంపీటీసీ ఓంకార స్వామి, సీనియర్ నాయకులు రామచంద్రప్ప, తిప్పర్జ తదితరులు ఉన్నారు.



అన్నదాసోహ కేంద్రానికి 101 బియ్యం సంచులను అందజేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరులు జయన్న, చంద్రప్ప

# శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల రాక

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే, రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరవుతున్నట్లు సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ తెలిపారు. అమరాపురం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజు పార్లమెంట్ శాసనసభ్యులు బి.కే. పార్ధసారధి, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ లక్ష్మీ నారాయణ హాజరవుతారన్నారు. సమావేశంల డైరెక్టర్ దాదా పీర్ జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి నాగోనపల్లి మంజునాథ్ టిఎన్టియుసి కార్యదర్శి మంజన్న కో క్లస్టర్ చన్నప్ప బి. ఎస్. నాగరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు గణేష్

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
గుత్తి మండల పరిధిలోని సేవాఘడ్ నందు పెద్ద ఎత్తున సంత్ సేవాలాల్ 287 వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత, గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ ప్రసంగిస్తూ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావడం చాలా సంతోషదాయకమన్నారు. గత ఏడాది ఈ ఉత్సవాలు కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయలు కేటాయించిందని గుర్తుచేశారు. 2014 నుంచి 2019 వరకు సేవాలాల్ ఉత్సవాల కోసం 25 లక్షల రూపాయలు కేటాయించారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు ఉత్సవాల కోసం ఎటువంటి డబ్బులు కేటాయించకుండా గిరిజనులను అవమానపరిచిందని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందున ప్రతి ఒక్క బంజారా సోదరులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం గిరిజన సోదరులు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్



కోటిలింగాల దర్శనం. రుద్రాక్ష మాలతో అలంకరించిన శివలింగాలు

## ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో

# వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం

### కోటిలింగాల దర్శనానికి తరలివచ్చిన భక్తులు ..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కోటిలింగాల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విశ్వవిద్యాలయ బ్రహ్మకుమారి



ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ శివ లింగం




శివలింగాల దర్శనానికి వచ్చిన భక్తులు

నిర్వహములు పుష్పక్క ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రాక్ష మాల లో అలంకరణ లింగము, హిమలింగం, పాలాభిషేకం, లింగం, సహస్ర లింగం, ఓంకార లింగం, విద్యుత్ దీపాలతో అలంకరణ వీటిని భక్తులు దర్శనం చేసుకున్నారు. వీటిని చూసి భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఎంతగానో ఆ కొట్టుకుంది, ఓం నమశ్శివాయ హరిహర శివ అంటూ నినాదాలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరి విశ్వ విద్యాలయ తరపున వచ్చిన భక్తులకు పళ్ళను పంపిణీ చేశారు..

# శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
అమరాపురం మండలంలో శివాలయాలలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివనామ స్మరణతో శివాలయాలు ఆదివారం కోటవీధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం, నందు అర్చకులు మంజునాథ శర్మ పూజలు నిర్వహించారు శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం నందు అర్చకులు విరుపాక్షయ్య పూజలు నిర్వహించారు., శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు బసవరాజు పూజలు నిర్వహించారు వీరప సముద్రంలో శివాలయంలో సింగల్ విండో అధ్యక్షులు గణేష్ కుటుంబ సమేతంగా శివునికి పూజలు నిర్వహించారు. హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం,అభిషేకం వివిధ రకాల పూజలు నిర్వహించారు .దర్శన నిమిత్తం భక్తులు బారులు తీరారు. మహా మంగళహారతి భక్తులకు అర్చకులు అందజేశారు. ఆయా దేవాలయాలలో భక్తులకు పెసర బాడలు, పానకం అందజేశారు.



శ్రీ బసవేశ్వర స్వామికి పూలతో అలంకరణ ప్రత్యేక పూజలు



వీరపసముద్రంలో పూజల్లో పాల్గొన్న సింగిల్ విండో అధ్యక్షులు గణేష్ కుటుంబ సభ్యులు



శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ . శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పూజలు చేస్తున్న శ్రీ దత్తాత్రేయ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర స్వామి

# శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో ఘనంగా రుద్రాభిషేకాలు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో శ్రీ దత్తాత్రేయ స్వామికి శ్రీ గాయత్రీ దేవికి శ్రీ అభయ ఆంజనేయస్వామి కి ఆదివారం ఉదయం నుండి రుద్రాభిషేకం కుంకుమార్చన, సహస్ర విష్ణు నామ పారాయణం, లలిత సహస్ర పారాయణం, విశేష పూజలు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర స్వామి నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామికి శ్రీ గాయత్రీ దేవి కి శ్రీ అభయ ఆంజనేయ స్వామికి పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి , తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. రాత్రి శివరాత్రి సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించారు.

# హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ప్రతిఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు అతి వైభవంగా ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కరే గౌడ ఆధ్వర్యంలో . మొదటి రోజు ఆదివారం శ్రీ సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం అఖండ పూజలు అతి వైభవంగా అర్చకులు నిర్వహించారు. శ్రీ సిద్దేశ్వర స్వామిని పూలతో అలంకరణ చేశారు. కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

# కన్నుల పండువగా తిమ్మమాంబ మహాశివ రాత్రి ఉత్సవాలు

**కదిరి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
మహాశివరాత్రి సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను తిమ్మమాంబ మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఈశా ఫౌండేషన్ సద్గురు టీం వారిచే ఆదియోగి పల్లకి సేవ ఉత్సవం, శివాంగ స్ఫూర్తి,రుద్రాభిషేకం,తిమ్మమ్మ జీవిత చరిత్ర గానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున విచ్చేసిన భక్తులుకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే.పార్ధసారథి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ మౌర్య,బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఏం.ఎస్. పార్ధసారథి,పలువురు అధికారులు,నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 15 :**
రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ సేవాగడ్‌లో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ వారి ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే మహా భోగ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వేడుకల్లో భాగస్వాములయ్యారు. దేశవ్యాప్తంగా బంజారా సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన సేవాగడ్ పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.సేవాగడ్‌ను సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మస్థలంగా గుర్తించి, అఖిల భారత బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో 2001 సంవత్సరం నుంచి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.పూజారి రంజిత్ నాయక్ కృషితో 46 ఎకరాల భూమిని సేకరించి ట్రస్టు పేరిట నమోదు చేయడం ద్వారా సేవాగడ్ అభివృద్ధికి బలమైన పునాది పడింది. అనంతరం ట్రస్టు అధ్యక్షుడు కొర్రా జగన్నాథ రావు నాయకత్వంలో ఆలయాలు, యాత్రికుల వసతిగృహాలు, కల్యాణ మండపం, గెస్ట్ హౌస్, డార్మిటరీ వంటి మౌలిక సదుపాయాలు నిర్మించబడి, నేడు సేవాగడ్ ఒక ప్రముఖ బంజారా పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుంది.సుమారు 40



సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్

ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు కొనసాగుతూ, లక్ష దీపాలంకరణ వంటి విశిష్ట కార్యక్రమాల ద్వారా సేవాగడ్ వైభవం మరింత విస్తరించింది. ప్రభుత్వ సహాయం పరిమితంగానే ఉన్నప్పటికీ, బంజారా సమాజం మరియు దాతల సహకారంతో పుణ్యక్షేత్రం అభివృద్ధి చెందుతున్నది. సేవాగడ్ మరింత అభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా ప్రసిద్ధ బంజారా ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ మంత్రి వర్యులు కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోపాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బంజారా సేవా సమితి రాష్ట్ర నాయకులు. బంజారా మహిళలు



# బుచ్చిబాబుకు మెగా జన్మదిన శుభాకాంక్షలు

బుచ్చిబాబు సానకు మెగా శుభాకాంక్షలు.. 'పెద్ది'తో మరో సంచలనం లక్ష్యందర్శకుడిగా తొలి ప్రయత్నమైన ఉప్పెనతో టాలీవుడ్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన బుచ్చిబాబు సాన, ఇప్పుడు మరింత భారీ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.బుచ్చిబాబు పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ సోషల్ మీడియాలో ప్రత్యేకంగా స్పందిస్తూ భావోద్వేగపూరిత శుభాకాంక్షలు తెలిపారు. 'పెద్ది' కెప్టెన్ బుచ్చిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, సినిమాపై ఆయనకున్న అంకితభావం, ప్రతి సన్నివేశాన్ని లోతుగా విశ్లేషించే తీరు సెట్స్‌లో అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కథను సంగీతాత్మకంగా, భావోద్వేగాలతో మేళవించి చెప్పగల ప్రత్యేకత బుచ్చిబాబుదేనని కొనియాడారు. మరిన్ని మ్యూజికల్ స్టోరీస్ కలిసి సృష్టిద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఆయన కష్టానికి తగిన ప్రతిఫలం, జాతీయ స్థాయి గుర్తింపు రావాలని ఆకాంక్షించారు.చరణ్ వ్యాఖ్యలకు స్పందించిన బుచ్చిబాబు కూడా భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినీ ప్రయాణంలో చరణ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని చెప్పారు. ముఖ్యంగా పాత్రలో పూర్తిగా లీనమై నటించే చరణ్ అంకితభావం తనను ఎంతో ప్రభావితం చేస్తోందన్నారు. ఎడిట్ రూమ్‌లో సినిమా చూస్తున్న ప్రతిసారి చరణ్ నటన తనను కట్టిపడేస్తోందని తెలిపారు. 'పెద్ది' పాత్ర ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇక చిత్ర నిర్మాణ బృందం కూడా బుచ్చిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక వీడియో విడుదల చేసింది. అందులో సినిమా షూటింగ్ సందర్భంగా తీసిన కొన్ని వర్కింగ్ స్టిల్స్, సెట్స్‌లోని అనుభవాలు, బుచ్చిబాబు దర్శకత్వ శైలి ప్రతిబింబించే దృశ్యాలు ఉన్నాయి. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానులను ఆకట్టుకుంటోంది.'పెద్ది' చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో, సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. గ్రామీణ నేపథ్యంతో పాటు భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం సమపాళ్లలో ఉండేలా కథను రూపుదిద్దుతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. చరణ్ లుక్, పాత్ర వైవిధ్యం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రం ద్వారా బుచ్చిబాబు మరోసారి తన కథన శైలి, భావోద్వేగాల ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.మొత్తానికి 'ఉప్పెన'తో ప్రారంభమైన విజయపథాన్ని 'పెద్ది'తో మరింత ఎత్తుకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో బుచ్చిబాబు, రామ్ చరణ్ కాంబినేషన్ ముందుకు సాగుతోంది. అభిమానులు కూడా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో స్వాగతించేందుకు ఎదురుచూస్తున్నారు.



# అల్లు వారింట శుభమంగళ ధ్వనులు



తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన మూడో కుమారుడు, యువ హీరో అల్లు శిరీష్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. మార్చి 6న నయనిక రెడ్డితో ఆయన ఏడడుగులు వేయనున్నారు. ఇప్పటికే పెళ్లి పనులు జోరుగా సాగుతుండగా, కుటుంబ సభ్యులు శుభకార్యాల సందడిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 13వ తేదీన సంప్రదాయబద్ధంగా పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ పెద్దల ఆశీస్సులతో జరిగిన ఈ వేడుకలో సన్నిహితులు, ఆత్మీయులు పాల్గొన్నారు. ప్రస్తుతం శుభలేఖలు పంచే కార్యక్రమం కొనసాగుతోంది.

తెలుగు సంప్రదాయం ప్రకారం తొలి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ గారికి అందజేశారు. ఈ విషయాన్ని అల్లు శిరీష్ స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేశారు. "తెలుగు సంప్రదాయం ప్రకారం తొలి శుభలేఖను మావయ్య చిరంజీవి, అత్తయ్య సురేఖగారికి అందజేశాము" అంటూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్లు, మెగా కుటుంబాల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ వివాహం మరింత బలం చేకూరుస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

పెళ్లి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సంప్రదాయ తెలుగు పద్ధతిలో జరగనున్న ఈ వివాహానికి సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే టాలీవుడ్ వర్గాల్లో ఈ శుభవార్త చర్చనీయాంశంగా మారింది. యువ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అల్లు శిరీష్, వివాహానంతరం కూడా సినిమాల్లో మరింత చురుకుగా ఉండనున్నారని సన్నిహితులు చెబుతున్నారు. మొత్తానికి అల్లు వారింట జరగబోతున్న ఈ శుభకార్యం సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతోంది. మరికొద్ది రోజుల్లో అల్లు శిరీష్ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది.

# మర్దానీతో రాణీ మరో విజయ గాథ

మహిళా ప్రధాన కథలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న రాణీ ముఖర్జీ 'మర్దానీ' చిత్ర శ్రేణితో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పోలీసు అధికారిణి శివానీ శివాజీ రాయ్‌గా సంఘ విరోధ శక్తులను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆమె చూపిన నటనకు విశేష ప్రశంసలు లభించాయి. ఇప్పటికే వచ్చిన రెండు భాగాలు మంచి ఆదరణ పొందగా, తాజాగా వచ్చిన 'మర్దానీ 3' కూడా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా రాణీ పంచుకున్న ఆలోచనలు హృదయానికి హత్తుకునేలా ఉన్నాయి.పన్నెండేళ్ల క్రితం 'మర్దానీ' మొదటి భాగం ముందస్తు చూపు విడుదలైనప్పుడు చాలామంది యువతులు తనను కలిసి ఈ కథ చూడడం కష్టంగా ఉందని చెప్పారని రాణీ గుర్తుచేసుకున్నారు. సమాజంలో జరుగుతున్న దారుణ సంఘటనలను తెరపై చూసినప్పుడు కలిగే వేదనను అర్థం చేసుకున్నానని ఆమె తెలిపారు. దేశాన్ని కుదిపేసిన 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ వంటి ఘటనల అనంతరం మహిళల భద్రతపై చర్చలు పెరిగిన సందర్భంలో అలాంటి వాస్తవాల ఆధారంగా ఈ కథ రూపుదిద్దుకుందని చెప్పారు. ఈ చిత్రం ఉద్దేశం ప్రేక్షకులను భయపెట్టడం కాదని, నిజాన్ని చూపించి ధైర్యంగా నిలబడే శక్తిని అందించడమేనని స్పష్టం చేశారు. సమాజానికి అవసరమైన కథలే ఇవని నమ్ముతానని, అందుకే ఈ చిత్ర శ్రేణిని కొనసాగిస్తున్నానని తెలిపారు.తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన రోజు జాతీయ పురస్కారం స్వీకరించిన సందర్భమని రాణీ భావోద్వేగంతో చెప్పారు. ఆ వేడుకను తన కూతురు అదిరా ప్రత్యక్షంగా చూడాలని ఎంతో ఆశపడిందని, అయితే రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమానికి పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు అనుమతి లేకపోవడంతో ఆమె తన పక్కన లేకపోవడం బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఆ అనుభూతిని గుర్తుగా ఉంచుకోవాలనే భావంతో తన కూతురు పేరు మీద ప్రత్యేకంగా ఒక గొలుసు తయారు చేయించుకుని ఆ రోజున మెడలో ధరించానని తెలిపారు. అది తనకు ఎప్పటికీ మరచిపోలేని గుర్తుగా నిలిచిపోయిందని అన్నారు.

తాను నటించిన హిచ్కీ, తోడా ప్యార్ తోడా మ్యాజిక్, బంటీ ఔర్ బబ్లీ చిత్రాలు తన కూతురికి ఎంతో ఇష్టమని రాణీ సంతోషంగా చెప్పారు. నటిగా ఎన్నో పాత్రలు పోషించినప్పటికీ తల్లిగా తన బాధ్యత మరింత గొప్పదని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన 'మర్దానీ' చిత్ర శ్రేణితో రాణీ మరోసారి తన సత్తా చాటుకుంటూ సమాజానికి అవసరమైన సందేశాన్ని అందిస్తున్నారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.